# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ మంగళవారం 28-11-2023 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No.L1/HQ/SD/258/2021-2023 సంపుటి :30 సంచిక:91 పేజీలు:6 వెల: రూ.1/-


## డిసెంబర్ 4 నుంచి సమావేశాలు!?

న్యూఢిల్లీ నవంబర్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: పార్లమెంట్ శీతాకాల సమావేశాల ప్రారంభ తేదీలపై స్తబ్ధత వీడింది. 5 రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు డిసెంబర్ 3న వెలువడనున్న మరసటి రోజు డిసెంబర్ 4 నుంచి సమావేశాలు మొదలుకానున్నాయని సమాచారం. డిసెంబర్ 22 వరకు కొనసాగనున్నాయని తెలుస్తోంది. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి డిసెంబర్ 2న అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నారని జాతీయ మీడియా రిపోర్టులు పేర్కొంటున్నాయి.ఈ సమావేశాల్లో పలు కీలక బిల్లులు సభ ముందుకు వచ్చే అవకాశం ఉంది. నిజానికి పార్లమెంట్ సెషన్ ప్రారంభానికి ఒక రోజు డిసెంబర్ 3నే అఖిలపక్ష సమావేశం జరగాల్సి ఉన్నప్పటికీ అదే రోజున 5 రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు ఉండడంతో డిసెంబర్ 2న సమావేశమవనున్నారు.కీలక బిల్లుల ఆమోదింపజేసుకోవాలని చూస్తున్న ఎన్డీఏ సర్కార్‌పై 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ప్రభావం చూపించవచ్చనే రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.హోమ్‌పై స్టాండింగ్ కమిటీ ఇప్పటికే మూడు నివేదికలను ఆమోదించినందున, ఐపీసీ,సీఆర్‌పీసీ ఎవిడెన్స్ యాక్ట్‌ల స్థానంలో మూడు కీలక బిల్లులను ఈ సెషన్ లో ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది. ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్ల నియామకానికి సంబంధించిన మరో కీలక బిల్లు పార్లమెంటులో పెండింగ్‌లో ఉంది. వర్షాకాల సమావేశాల్లో ప్రభుత్వం, ప్రతిపక్షం మధ్య మాటల యుద్ధం కారణంగా పార్లమెంటు ప్రత్యేక సెషన్‌లో ఈ బిల్లుకి ఆమోదం లభించలేదు. ఈ బిల్లు కేబినెట్ హోదాతో సమానంగా అఇఅ, ఇఅల హోదాను మార్చాలని సూచిస్తోంది.

## కాంగ్రెసోళ్లు గెలిస్తే ఢిల్లీకి, హైదరాబాద్‌కు తిరుగుడే సరిపోతది.. ప్రజల మధ్య ఉంటరా..?: సీఎం కేసీఆర్




ఆంధోల్, నవంబర్ 27: కాంగ్రెస్ పార్టీ వ్యవసాయానికి మూడు గంటల కరెంటు చాలు అంటున్నదని, కాబట్టి 24 గంటల కరెంటు కావాలంటే బీఆర్ఎస్ పార్టీని, ఆంధోల్‌లో క్రాంతి కిరణ్‌ను గెలిపించాలని సీఎం కోరారు. క్రాంతి కిరణ్‌ను గెలిపించి ఆయన చేతుల మీరు కత్తి పెట్టాల్నని, కత్తి ఒకలికి ఇచ్చి, యుద్ధం ఒకల్ని చేయమంటే అయితదా..? అని ఓటర్లను ప్రశ్నించారు. క్రాంతి కిరణ్‌ను గెలిపిస్తే ఆంధోల్ మరింత అభివృద్ధి చెందుతదని అన్నారు. ఆంధోల్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం మాట్లాడారు.

బీఆర్ఎస్ తీసుకొచ్చిన సంక్షేమ పథకాలతోటి వ్యవసాయం బాగు పడ్డది. ఇయ్యాలా రాష్ట్రంలో మూడు కోట్ల టన్నుల వడ్లు పండుతున్నయ్. కాంగ్రెస్ హయాంల ఉత్త కోతలే ఉండేటియి.. ఇప్పుడు బీఆర్ఎస్ పాలనలో వరి కోతలు ఉంటున్నయ్. కాంగ్రెసోళ్లు ధరణిని తీస్కపోయి బంగాళా ఖాతంలో వేస్తమని అంటు న్నరు. అంటే ఏమన్నట్టు..? ధరణిని తీసేసి మళ్ల ఎనకటి దళారీ రాజ్యం తెస్తరన్నట్టు. రైతులు దళారీల చుట్టు తిరిగి, లంచాలు పోసే పరిస్థితి తీసుకొస్తంన్నట్టు. కాబట్టి పొరపాటున కూడా కాంగ్రెస్‌ను గెలువనీయవద్దు. కాంగ్రెస్ గెలిస్తే అంతా బూడిదల పోసిన పన్నీరు అయితది' అని హెచ్చరించారు.

'సింగూరు జలాశయం మన నెత్తిమీద కుండలా ఉంటది. నాకు జోగిపేట బాగా తెలుసు. ఇక్కడ నేను తిరగని గల్లీ లేదు. జోగిపేట పట్టణంలో మాణిక్‌రెడ్డి సాబ్ ఇంట్లో పండుకుని ప్రతి గల్లీ తిరిగిన నేను మినిస్టర్‌గా ఉన్నప్పుడు. సమస్యలన్నీ చూసి చేయాల్సినవన్నీ చేసిన. సింగూరు నీళ్లు ఆనాడు ఎందుకు రాలే?? ఎందుకు కాంగ్రెసోళ్ల నోర్లు బంద్ అయినయ్..? సమైక్య పాలకులు మన నోర్లుగొట్టి, ఇటు మనల ముంచి, అటు ఘనపూర్ ఆయకట్టును ముంచి, నిజాంసాగర్ ఆయకట్టును ముంచి, సింగూరును హైదరాబాద్‌కు అప్పుజెప్పి మంచి నీళ్లు అని పెడితే ఒక్క కాంగ్రెసోడు నోరు తెర్సిండా..? ఇక్కడ నిలబడ్డ దామోదర రాజనర్సింహ ఉప ముఖ్యమంత్రి పదవి వెలగబెట్టలేదా..? మరె ఏం జేసిండు..? ఎందుకు తేలేదు నీళు..?' అని సీఎం ప్రశ్నించారు.

'సమైక్య రాష్ట్రంల చివరి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్‌రెడ్డి అని ఒకాయన ఉండె. మనోళ్లు హరీశ్‌రావుగిట్ల తెలంగాణకు జరిగిన అన్యాయాల గురించి అసెంబ్లీల కొట్లాడుతున్నరు. అప్పుడు ఆయన ఏమన్నడు..? తెలంగాణకు ఒక్క రూపాయి గూడా ఇయ్య.. ఏం జేసుకుంటరో చేస్కోపోండ్రి అన్నడు. ఒక్క కాంగ్రెసోడన్నా మాట్లాడిండా..? ఇదే దామోదర రాజనర్సింహ మంత్రి పదవి వెలగబెట్టుకుంట ముసిముసి నవ్వులు నవ్వుకుంట ఆసెంబ్లీల కూసున్నడు. మరి ఇయ్యాల ఏం ముఖం పెట్టుకుని ఓట్లడుగుతుండు..? కాంగ్రెసోళ్లు పైనంగనేమో రైతుబంధు దుబారా, 24 గంటల కరెంటు వృథా, ధరణి తీసేస్తం అని మాట్లాడుతున్నరు. ఇక్కడ రాజనర్సింహనేమో నాకు ఓటేసి గెలిపించండి అని అడుతున్నడు. రేపు కాంగ్రెస్ గెలిచి మూడు గంటల కరెంటు చేస్తే ఏం జేస్తడు..? అది పైనోళ్లు జేసిన పని నా చేతుల లేదు అంటడు. అయినా కాంగ్రెసోళ్లు గెలిస్తే ఢిల్లీకి, హైదరాబాద్‌కు తిరుగుడే సరిపోతది. ఈడ ఉంటరా..? క్రాంతి కిరణ్ లోకల్ వ్యక్తి కాబట్టి మీ మధ్యలనే తిరుగుతున్నడు. కాంగ్రెసోడు గెలిస్తే ఈ పరిస్థితి ఉంటదా..? కాబట్టి మీరు ఒట్టిగ ఓటెయ్యొద్దు. జాగ్రత్తగా ఓటేస్తే మంచిగ పని చేసే నాయకులు, ప్రభుత్వం ఉంటయ్' అన్నారు.

'సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల గానీ.. సింగూరుకు కాళేశ్వరం లింకు గానీ.. వీటి ద్వారా జోగిపేట నియోజకవర్గంలో ఒక లక్షా 70 వేల ఎకరాలకు నీటి పారుదల వస్తది. జోగిపేట సుభిక్షంగా, బ్రహ్మాండంగా ఉంటది. కాబట్టి ఇక్కడ క్రాంతి కిరణ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని నేను కోరుతున్నా. క్రాంతి కిరణ్ నియోజకవర్గానికి సంబంధించి కొన్ని కోరికలు కోరిండు. అవన్నీ నెరవేరుస్తా అని మాట ఇస్తున్నా. కాంగ్రెసోళ్లు ఇందిరమ్మ రాజ్యం తెస్తం అంటున్నరు. ఇందిరమ్మ రాజ్యంలనే గదా తెలంగాణ నాశనం పట్టింది. ఇందిరమ్మ రాజ్యం మంచిగుంటే.. ఎన్టీఆర్ రూ. 2కు కిలో బియ్యం పథకం ఎందుకు తెచ్చినట్టు..? ఇందిరమ్మ రాజ్యం సక్కగ లేకనేగదా ఎన్టీఆర్ రూ. 2కు కిలో బియ్యం పథకం తెచ్చింది. ఇందిరమ్మ రాజ్యంలనే గదా తెలంగాణ కోసం కొట్లాడిన 400 మంది విద్యార్థులను పొట్టన పెట్టుకున్నది' అని సీఎం విమర్శించారు.

## సంగారెడ్డికి మెట్రో రైలు వస్తే.. మీ దశనే మారిపోతది : సీఎం కేసీఆర్

సంగారెడ్డి, నవంబర్ 27: (నేటినిజం ప్రతినిధి): సంగారెడ్డి వరకు మెట్రో రైలు వస్తే మీ దశనే మారిపోతదని ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. సంగారెడ్డికి బ్రహ్మాండమైన భవిష్యత్ ఉంటుందన్నారు కేసీఆర్. సంగారెడ్డి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు.

సంగారెడ్డి పట్టణం హైదరాబాద్‌లో అంతర్భాగం అయితా ఉన్నది. మెట్రో రావాల్సిన అవసరం ఉంటది. ఇస్నాపూర్ వరకు మొదటి దశలో, రెండో దశలో సంగారెడ్డి వరకు తీసుకురావాలని చింతా ప్రభాకర్ చెప్పారు. సంగారెడ్డికి మెట్రో వచ్చిదంటే మీ దశనే మారిపోతది. లాస్ట్ టైం బీఆర్ఎస్ క్యాండిడేట్‌ను ఓడగొట్టినా.. సంగారెడ్డి మీద నేను అలగలేదు. సంగారెడ్డికి మెడికల్ కాలేజీ తెచ్చిపెట్టాను. చింతా ప్రభాకర్ నా వెంబడి పడి ఇక్కడకు మెడికల్ కాలేజీ వచ్చేలా చేశారు. దాంతో పాటు నర్సింగ్, పారామెడికల్ కాలేజీలు వస్తున్నాయి. సంగారెడ్డికి బ్రహ్మాండమైన భవిష్యత్ ఉంటది అని కేసీఆర్ పేర్కొన్నారు.

ఇక్కడ మంచిగా పని చేసే ఎమ్మెల్యే ఉంటే, హైదరాబాద్ సంకలోకి వచ్చింది సంగారెడ్డి కాబట్టి కాలుష్య రహితమైన పరిశ్రమలు, విద్యాసంస్థలు వచ్చే అవకాశం ఉంటది. ఇప్పటికే కొన్ని వచ్చాయి. ఇంకా బ్రహ్మాండంగా వస్తాయి. ఒకప్పుడు హైదరాబాద్‌లో ఉండి ఇక్కడకు వచ్చిపోయేది ఉద్యోగులు. ఇప్పుడు సంగారెడ్డిలో ఉండి హైదరాబాద్‌కు పోయి వస్తున్నరు. ఆ మార్పు వచ్చింది. సంగారెడ్డి బాగా పెరిగింది కాబట్టి ఆ మార్పు వచ్చింది. నేను పాత మెదక్ జిల్లా మీ బిడ్డను. ఢిల్లీకి రాజైనా తల్లికి కొడుకే అని పెద్దలు చెప్పారు. జన్మభూమి మీద ఎవరికైనా సరే, ఎక్కడున్న ప్రేమ ఉంటది. అందుకే సంగారెడ్డితో నాకు అనుబంధం ఉంది.

నేటి కందం- నేటికి అందం

**బంగారు భవిత కొరకై**
**అంగారక గ్రహ దినమ్ము నానందముతో**
**రంగనిదయ,లింగనిదయ-**
**యింగమ్మును బెంచ-విబుధు వలెన్ ?**

(నవంబరు 28 అంగారక గ్రహ దినం)



-రాధశ్రీ
సెల్:9494481210

## శివనామ స్మరణతో మారుమోగుతున్న శివాలయాలు



హైదరాబాద్ నవంబర్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: శివనామ స్మరణతో శివాలయాలు మారుమోగుతున్నాయి. కార్తిక పౌర్ణమి కావడంతో ఆలయాలకు భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుంచే ఆలయాల్లో దీపారధన చేస్తున్నారు. స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటున్నారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వద్ద భక్తుల రద్దీ కొనసాగుతున్నది. పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావడంతో స్వామివారి దర్శనానికి 4 గంటల సమయం పడుతున్నది.కార్తిక మాసం రెండో సోమవారం కావడంతో శ్రీశైలం క్షేత్రానికి భక్తులు పోటెత్తాయి. మధ్యాహ్నం వరకు పౌర్ణమి ఉండటంతో పాతాళగంగలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి గంగాధర మండపం, ఉత్తర శివమాఢ వీధిలో కార్తిక దీపాలు వెలిగిస్తున్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా స్వామివారి అలంకార దర్శనానికి అధికారులు అనుమతిస్తున్నారు. దీంతో మల్లికార్జుని దర్శనానికి 4 గంటల సమయం పడుతున్నది.

## పేదల తరపున మాట్లాడితే ఈటలను గెంటేశారు - కేంద్ర హోం మంత్రి అమిత్‌షా



- బీఆర్ఎస్‌కు ఓటేస్తే ఒకే కుటుంబానికి పదవులు
- బీజేపీకి ఓటేస్తే బీసీని సీఎంగా చేస్తాం
- కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య రహస్య ఒప్పందం
- కేసీఆర్‌ను మళ్లీ సీఎం చేయాలని రాహుల్
- రాహుల్‌ను ప్రధాని చేయాలని కేసీఆర్
- అధికారంలోకి వస్తే 4శాతం ముస్లిం రిజర్వేషన్లు తీసేస్తాం
- హుజురాబాద్ సభలో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా

హుజురాబాద్, నవంబర్ 27:తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన సోమవారం హుజురాబాద్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌పై విమర్శలు చేశారు. బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే ఓ కుటుంబం నుంచి సీఎం అవుతారని అన్నారు. అదే బీజేపీకి ఓటు వేస్తే బీసీ సీఎం అవుతారని హామీ ఇచ్చారు. హుజూరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఈటల రాజేందర్‌ను గెలిపించాలని అమిత్ షా కోరారు. పేదల తరుపున మాట్లాడినందుకే సీఎం కేసీఆర్ ఈటలపై కక్ష్య పెంచుకున్నారని విమర్శించారు. అందుకే పార్టీ నుంచి బయటకు పంపించారని అన్నారు. రాష్ట్రంలో మార్పు కావాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య ఒప్పందం జరిగిందని అమిత్ షా ఆరోపించారు. మళ్లీ తెలంగాణలో కేసీఆర్‌నే సీఎం చేయాలని కాంగ్రెస్ ముఖ్యనేత రాహుల్ గాంధీ చూస్తున్నారని అన్నారు. అలాగే రాహుల్ గాంధీని పీఎంగా చూడాలని కేసీఆర్ అనుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం ఒక్కటే అని అన్నారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే ముస్లింలకు ఉన్న 4 శాతం రిజర్వేషన్లు తీసివేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంలోని ప్రధాని మోదీ ప్రభుత్వం రూ.60 లక్షల కోట్లు ఇచ్చిందన్నారు. వరి ధాన్యానికి రూ.3100 మద్దతు ధర ఇస్తామని చెప్పారు. మొత్తం ధాన్యం ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలిపారు.

## కామారెడ్డి, గజ్వేల్‌లో కెసిఆర్ ఓటమి తథ్యం.. కమల వికాసం ఖాయం -కిషన్ రెడ్డి

హైదరాబాద్, నవంబర్ 27:అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ కంటే ముందే రైతుబంధు ఎందుకు ఇవ్వలేదని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గజ్వేల్, కామారెడ్డిలో సీఎం కేసీఆర్ ఓడిపోతున్నారని.. ఈ రెండు చోట్ల ప్రజల నుంచి భాజపాకు అద్భుత స్పందన వస్తోందని చెప్పారు. ఈ రెండు చోట్లా బీజెపి అభ్యర్థులు గెలుస్తున్నారని ఆయన తెలిపారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్ తెలంగాణకు ప్రమాదకరమని సీరియస్ కామెంట్స్ చేశారు. రైతుబంధు విషయంలో బిఆర్ఎస్ డ్రామాలు ఆడుతున్నదని, ఎన్నికల వస్తున్నాయని తెలిసినా రైతుబంధు ఇవ్వకుండా రైతులను మోసం చేశారని పేర్కొన్నారు.. 'కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సూటుకేసుల ప్రభుత్వం వస్తుంది. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే అని ప్రచారం చేస్తే ఊరుకునేది లేదు. కాంగ్రెస్, బీఆర్ఎస్ తెలంగాణను పాలించిన తీరు, కేంద్రంలో బీజేపీ పాలన తీరును బేరీజు వేసుకుని ఓటు వేయండి. మోదీని అడ్డుకోవడానికి బీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి డ్రామాలు చేస్తున్నాయి. కేసీఆర్ పోటీ చేసిన రెండు చోట్లలో ఓడిపోతారు. బీజేపీ అక్కడ విజయం సాధిస్తుంది. కామారెడ్డిలో కేసీఆర్‌ను గెలిపించడానికి రేవంత్ రెడ్డి పోటీచేస్తున్నారు. తెర వెనుక బీఆర్ఎస్, కాంగ్రెస్ ఎన్ని కుట్రలు చేసిన తెలంగాణ ప్రజలు అర్థం చేసుకుంటారు. బీజేపీ కమిట్మెంట్‌ను మ్యానిఫెస్టో రూపంలో తెలంగాణ ప్రజల ముందు పెట్టాం. ఆచరణ సాధ్యం కాని హామీలు ఇవ్వలేదు. కాంగ్రెస్ మైనారిటీ డిక్లరేషన్, కేసీఆర్ మైనార్టీలకు ఇచ్చిన హామీలు ఒక్కటే. మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటీ పడి హామీలు ఇస్తున్నారు. రాజ్యాంగ విరుద్ధమైన హామీలు . ముస్లీం ఐటీ టవర్స్ కట్టడం ఏంటి?. సాఫ్ట్ వేర్ రంగంలో కూడా కేటీఆర్ మతాన్ని జొప్పిస్తున్నారు అంటూ నిలదీశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనలో పాతబస్తీ ఎందుకు అభివృద్ధి చేయలేదు?. ఇన్నాళ్లు పాతబస్తీ యువతకు ఉపాధి అవకాశాలు ఎందుకు కల్పించలేదు. పాతబస్తీలో అక్షరాస్యత శాతం ఎందుకు తక్కువగా ఉంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒవైసీ కుటుంబానికి అండగా ఉన్నాయి తప్ప.. సామాన్య ముస్లీం సమాజానికి ఏం చేయలేదు. ఒవైసీ కుటుంబం శాసిస్తే కేసీఆర్ ఏదైనా చేస్తారు. పాతబస్తీ ప్రజలు చదువుకుంటే ఒవైసీ కబంధ హస్తాల నుంచి బయటకు వస్తారని అక్షరాస్యత పెంచకుండా చూస్తున్నారు. పాతబస్తీకి మెట్రో వసతి ఎందుకు కల్పించలేకపోయారు. దారుసలాంను ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంఐఎం దారాదత్తం చేసింది' అంటూ విమర్శించారు.

## కెసిఆర్ పాలనలో వారి నేతలకు ఇంద్రభవనాలు.. పేదలకు మాత్రం పూరి గుడిసెలు-ప్రియాంకా గాంధీ



యాదాద్రి, నవంబర్ 27: ప్రజా పాలన కోసం కాంగ్రెస్ పోరాడుతుందని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ అన్నారు. సోమవారం యదాద్రిభువనగిరి జిల్లాలోని ఎన్నికల ప్రచారం లో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలుపు కోరుతూ భువనగిరి పట్టణ కేంద్రంలో ఏర్పటు చేసిన కార్నర్ మీటింగ్ లో పాల్గొని మాట్లాడారు. భాజపా, భారాస, అన్నదమ్ములని, వారి చిన్న తమ్ముడు ఎంఐఎం అన్నారు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి దొరికి కాడికి దోచుకున్న ప్రభుత్వాలకు చరమ గీతం పడాలన్నారు. నోట్ల రద్దు, కరోనా, జిఎస్టీ లతో సామాన్యులు ఇబ్బందులు పాలయ్యారని, ప్రజా సమస్యలను ఏనాడు కూడా పట్టించుకోలేదన్నారు. అధికారం కోసం పాకులాడే పార్టీలకు బుద్ధి చెప్పాలన్నారు. దళితులు, ఆదివాసీలు, గిరిజనులు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి పాటు పడేదే కాంగ్రెస్ అన్నారు. వారి సంక్షేమం కోసం కార్పొరేషన్ లను ఏర్పాటు చేస్తామన్నారు

తెలంగాణ కోసం ఎంతోమంది తమ రక్తాన్ని, ప్రాణాన్ని దారపోసారని, తల్లి సోనియా గాంధీ తో రాష్ట్రం ఏర్పాటు చేస్తే నేడు ఎట్లా ఉందొ మీరే అర్థం చేసుకోవాలన్నారు. నీళ్ల లేవు, నిధులు లేవు, నియామకాలు లేవన్నారు. కాంగ్రెస్ అధికారం లోకి వస్తే ఆరు గ్యారంటీలు పక్కాగా అమలు చేస్తామని చెప్పారు. రాజస్థాన్, ఛత్తీస్ ఘడ్ లో ఏవిధంగా ప్రజా పాలన ఉందొ తెలంగాణ లో కూడా అలాగే ఉంటుందన్నారు. కాంగ్రెస్ ను ఆదరించాలని కోరారు.రాహుల్ గాంధీ ఒక శక్తి అని, దేశ ప్రజల ఆశీస్సులు ఉన్నత వరకు ఎవ్వరు ఏమి చేయారన్నారు. కాంగ్రెస్ తోనే గె ప్రజా పరిపాలన సాధ్యమన్నారు.

తన ఎన్నికల ప్రసంగాన్ని కొనసాగినస్తూ..లంగాణ ప్రజలు రెండుసార్లు అధికారం ఇస్తే బీఆర్ఎస్ ఏం చేసింది. తెలంగాణలో అత్యాచారా లు, రైతుల అత్మహత్యలు పెరిగాయి. కాంగ్రెస్ కు ఒక్క ఛాన్స్ ఇస్తే అభివృద్ధి ఎంటో చూపిస్తాం. బీఆర్ఎస్ సర్కారు నుంచి పేదలకు ఏమీ రావడం లేదు

రైతు రుణమాఫీ కాక అన్నదాతలు ఇబ్బంది పడుతున్నారు. చిన్న చిన్న వ్యాపారులు తీవ్రంగా నష్టపోయారు. ధరల పెరుగుదలను ప్రభుత్వం పట్టించుకోలేదు. తెలంగాణ ప్రజలు ఆలోచించాల్సిన అవసరం వచ్చింది. తెలంగాణ వచ్చాక యువకుల ఆకాంక్షలు నెరవేరలేదు. బీఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలు ఫామ్ హౌస్ లు కట్టకున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 6 గ్యారెంటీలను అమలు చేస్తాం. ట్రిబుల్ ఆర్ బాధితులకు అండగా పోరాడుతాం. తెలంగాణ కోసం యువత త్యాగం చేసింది. మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే ప్రజల జీవితమే ఆగమైతది . మళ్లీ కేసీఆర్ వస్తే.. భూములు మాయం.. నిరుద్యోగులు ఆగం. కాంగ్రెస్ తోనే ప్రజల పాలన.. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తం.. ఇళ్లు కట్టుకోడానికి రూ. 5 లక్షలు. మహిళలకు ప్రతి నెల రూ. 2 వేల 500. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. 200 యూనిట్ల ఉచిత కరెంట్.. రైతురూణమాఫీతో పాటు వరికి మద్దతు ధర.. పేదలకు రూ. 4 వేల పెన్షన్.. ఇందిరమ్మ రాజ్యం తీసుకోస్తాం. అధికారంలోకి రాగానే వరుస జాబ్ నోటిఫికేషన్లు ఇస్తామంటూ' ప్రియాంకా గాంధీ వరాలు కురిపించారు.

ఈ సమావేశంలో మాణిక్యం ఠాకూర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్‌స్టాగ్రామ్ ఎమ్మెల్యే వద్దు..ఇక్కడి ఉండే సేవ చేసే అభ్యర్థిని గెలిపించండి : మంత్రి కేటీఆర్




ములుగు , నవంబర్ 27: (నేటినిజం ప్రతినిధి): గాడిదకు గడ్డేసి ఆవుకు పాలు పిండితే వస్తాయా? కాంగ్రెస్‌కు ఓటేస్తే అభివృద్ధి ఎలా జరుగుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. ములుగు బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపును కాంక్షిస్తూ ఏటూరు నాగారంలో సోమవారం రోడ్ షోలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్క తల్లిదండ్రులకు పోడు పట్టాలు ఇంచ్చిన ఘనత కేసిఆర్‌ది అన్నారు. ములుగులో బీఆర్ఎస్ ఎమ్మెల్యే లేక పోయినా జిల్లాను చేశామన్నారు. కరెంట్ గురించి మాట్లాడే కాంగ్రెస్ నేతలకు సిగ్గులేదని మండిపడ్డారు. కరెంట్ కష్టాలకు కారణం ఆ పార్టీనేనని ఆరోపించారు.

రేవంత్ రెడ్డి ఎన్నికల కమిషన్‌ఖు ఉత్తరం రాయడం వల్లే రైతు బందు ఆగిందని మండిపడ్డారు. రైతుల నోటికాడి బుక్క దూరం చేసిన దుర్మార్గుడు రేవంత్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి కాంగ్రెస్ దరిద్రాన్ని మళ్లీ నెత్తిన పెట్టుకుందామా..? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ వాళ్లు ఓట్ల కోసం ఎన్ని కథలైనా చెపుతారు నమ్మొద్దన్నారు. ములుగు ప్రజలు గత ఎన్నికల్లో చేసిన తప్పు మళ్లీ చేయొద్దని విజ్ఞప్తి చేశారు. ఇన్‌స్టాగ్రామ్ ఎమ్మెల్యేను కాదు.. ఇక్కడే ఉండి మీకు సేవ చేసే ఎమ్మెల్యను గెలిపించాలన్నారు.

## తెలంగాణ కంటే ఏ రాష్ట్రమైనా ఒక్క ఉద్యోగం ఎక్కువ ఇచ్చినా ఓటు అడగం : ఎమ్మెల్సీ కవిత

బోధన్ , నవంబర్ 27:తెలంగాణ కంటే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఒక్క ఉద్యోగం ఎక్కువ ఇచ్చినట్లు రుజువు చేస్తే తాము ఓటు అడగమని, రుజువు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమా? అని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత(ఓఒఅ ఐజీలతిబిష్ట్రజీ )సవాలు విసిరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బోధన్( ఃనీటష్ట్రజీని)నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే షకీల్ కు మద్ధతుగా నిర్వహించిన రోడ్ షోలో కవిత పాల్గొని మాట్లాడారు.

ప్రభుత్వ రంగంలో 2.32 లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేశామని, అందులో 1.6 లక్షల మంది ఇప్పటికే ఉద్యోగాల్లో చేరారని వివరించారు. అభివృద్ధిలో దూసుకెళున్న తెలంగాణను తెర్లుకానివ్వవద్దని కోరారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు లేదని, సకాలంలో ఎరువులను సరఫరా చేయలేదని, వడ్లు కొనుగోలు చేయలేదని ఎత్తిచూపించారు. పొరపాటున కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతు బంధుకు రాం రాం అవుతుందని స్పష్టం చేశారు.

రానున్న ఐదేళ్లలో పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణం చేపడుతామని తెలిపారు. సీఎం కేసీఆర్ మాటంటే మాటేనని, చెప్పినవి చేసి చూపించారని పేర్కొన్నారు. బోధన్‌లో ఎన్ఎస్ఎఫ్ భూముల పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారు. బోధన్‌లో షకీల్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

# అసమానతల కోరల్లో ఆకలిచావుల భారతం

దేశవ్యాప్తంగా ఓ వైపు గత ఏడాదిలో కరోనా కాటుతో 84 శాతం కుటుంబాల్లో జీవనోపాధికోల్పోవడమా కాకుండా ప్రాణనష్టం జరగడంతో తమ ఆదాయాలు కుచించుకు పోయాయని, అదే సమయంలో మరో వైపు భారత బిలియనీర్ల సంఖ్య 102 నుంచి 142 వరకు పెరగడం గమనించారు. దేశ జనాభాలో 10 శాతం సంపన్నుల వద్ద 77 శాతం సంపద ఉందని, 2018–22 మధ్య ఏడాదికి 119 మంది బిలియనీర్లు పెరుగుతున్నారని వివరించబడింది. ఇటీవల 'ఆక్స్‌ఫాం ఇండియా' విడుదల చేసిన 'అసమానతలు చంపేస్తున్నాయి (ఇన్ఈక్వాలిటీ కిల్స్)–2022' నివేదిక ప్రకారం భారత్‌లోని తొలి 100 సంపన్నుల ఆస్తులు 57.5 లక్షల కోట్లు(775 బిలియన్ డాలర్లు)గా అంచనా వేయబడ్డాయి. కరోనా విపత్తుతో దేశంలో 10 మంది సంపన్నుల ఆదాయం రెట్టింపు కాగా 99 శాతం ప్రజల ఆదాయాలు గణనీయంగా తగ్గాయని తెలుస్తున్నది. ఒక బిలియన్ పేదల ఇంధన వినియోగంతో పోల్చితే 20 మంది ధనికులు 8,000 రెట్లు అధికంగా కార్బన్ ఉద్గారాలకు కారణం అవుతున్నట్లు తేలింది.

**సంపన్నుల ఆదాయం రెట్టింపు – పేదల ఆదాయం తగ్గింపు:**

ప్రతి ఏట 63 మిలియన్ల అభాగ్యులు వైద్య ఆరోగ్య ఖర్చులతో కడు పేదరికంలోకి నెట్టబడుతున్నారు. అన్ని వర్గాల ప్రజల్లో అసమానతలు తొలగడానికి (సమాన వేతనాలు పొందడానికి) 941 ఏండ్ల సమయం తీసుకుంటుందని అంచనా వేశారు. అసమానతలు క్రమంగా, విపరీతంగా పెరగడంతో రోజుకు 21,000 మంది పేదలు అకాల మరణాలకు గురువున్నారని (4 సెకన్లకు ఒక్కరు చొప్పున), కరోనా విపత్తుతో జెండర్ పారిటీ 99 ఏండ్ల నుంచి 135 ఏండ్లకు పెరగడం జరిగిందని గమనించారు. 2020లో మహిళాలోకం 59.11 లక్షల కోట్ల ఆదాయం కోల్పోయారని, 1.3 కోట్ల స్త్రీలు పని దొరక్క అయోమయ పడ్డారని నివేదిక స్పష్టం చేస్తున్నది. అధిక ఆదాయం పొందుతున్న సంపన్నుల నుంచి పన్నులు వసూలు చేసి పేదల హితం కోసమే కాకుండా ప్రాణాలు నిలుపడం కోసం వినియోగించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని తెలుస్తున్నది. అధిక ఆదాయం పొందుతున్న జనాభాలో 10 శాతం బిలియనీర్ల నుంచి 1 శాతం సర్‌చార్జి విధించడం ద్వారా లభించే ప్రభుత్వ పన్నుల ఆదాయాన్ని పాఠశాల విద్య, ఆరోగ్యం, సామాజిక భద్రత లాంటి రంగాల్లో వెచ్చించుట ద్వారా అసమానతలు కొంత తగ్గుతాయని నివేదిక సూచిస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా పేద దేశాల్లో కనీసం ఏడాదికి 67,000 మంది మహిళలు సున్తీ, భర్తల వేధింపులతో మరణిస్తున్నారని, ఆకలితో సాలీనా 2.1 మిలియన్ల పేదలు చనిపోతున్నారని, 5.6 మిలియన్ల పేదలు వైద్య సదుపాయాలు కొరవడి ప్రాణాలు అర్పిస్తున్నారని, 2030 నాటికి వాతావరణ ప్రతికూల మార్పులతో సాలీనా 2.31 లక్షల మంది పేద దేశాల ప్రజలు ప్రాణాలు కోల్పోవచ్చని అంచనా వేస్తున్నారు.

**ఆర్థిక హింస (ఎకనమిక్ వయొలెన్స్):**

అసమానతలు పెరగడంతో పేదరికం కూడా అనేక రెట్లు పెరగడం జరుగుతుంది. ప్రజాస్వామ్య దేశంలో కోవిడ్–19 విపత్తు సమయంలో అధిక ఆదాయం పొందిన బిలియనీర్ల సంపదలో కొంత ఆదాయాన్ని అట్టడుగు వర్గాలకు పునర్ వితరణ చేయడం ద్వారా పేదరికం, అసమానతలు తగ్గుతాయని సూచించింది. అత్యధిక సంపన్నుల సంపద పన్నును తొలగించడంతో పాటు 2016లోనే కార్పొరేట్ టాక్స్‌ను 30 శాతం నుంచి 22 శాతానికి తగ్గించడం అసమంజసంగా ఉంది. కరోనా వైరస్ విజృంభన కాలంలో పేదలు, అల్పాదాయ, మధ్యాదాయ వర్గాలు అధిక పన్నులను చెల్లించగా, బిలియనీర్ల నుంచి పన్ను వసూళ్లు అతి తక్కువగా చేయడం హాస్యాస్పదంగా ఉన్నది. భారత ప్రభుత్వం అతి ప్రధానమైన విద్య, వైద్య రంగాలకు తక్కువ ప్రాధాన్యం ఇవ్వడం విచారకరంగా తోస్తున్నది. గత ఏడాదితో పోల్చితే 2021–22లో ఆరోగ్యానికి 10 శాతం నిధులు తగ్గించగా, విద్యకు 10 శాతం పెంచడం జరిగింది. మొత్తం ఖర్చులో సామాజిక భద్రతకు 1.5 శాతం నిధులు కత్తిరించడం జరిగింది. దేశ శ్రామిక వర్గాల్లో 93 శాతం అసంఘటిత రంగాల్లో పని చేయడంతో, వేతన/వేజ్‌ల తగ్గింపుతో పేదరికం పెరగడం గమనించారు. విద్య, వైద్యాలను ప్రైవేటీకరణ చేయడంతో మహిళా విద్యకు విఘాతంతో పాటు అసమానతలు మరింతగా పెరగడం గమనించారు. భారత్‌లో వైద్యరంగం ప్రైవేటీకరణతో వ్యక్తి అనుకోని సగటు జేబు ఖర్చులు 62.67 శాతం ఉండగా ప్రపంచ సగటు 18.12 శాతం మాత్రమే ఉన్నది. వైద్య ఆరోగ్య భద్రతలో అసమానతలు, లింగ–ఆధార హింసలు, పేదరికంతో ఆకలి చావులు, వాతావరణ మార్పుల అసమానతలు, టీకా లభ్యతలో అసమానతలతో మానవాళి సతమతమవుతున్నది.

**అసమానతల్ని కట్టడి చేసే మార్గాలు:**

దేశాల మధ్య అసమానతలు, ఒకే దేశంలోని వివిధ వర్గాల ప్రజల మధ్య అసమానతలు ప్రపంచ మానవాళి భవితకు ప్రమాదకరంగా మారనున్నాయి. దేశ సమస్యలన్నింటికి ప్రధాన కారణంగా నిలుస్తున్న అసమానతలను తగ్గించడానికి ప్రభుత్వాలు, రాజకీయ నాయకులు, పౌర సమాజం, విద్యావేత్తలు, ఉన్నతాధికారులు సమన్వయంతో సాగాల్సి ఉంది. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అభివృద్ధి జరుగుతున్నప్పటికీ కొద్ది మంది వద్ద మాత్రమే సంపద కుప్పలు తెప్పలుగా చేరుతున్నది. ఆర్థిక, సామాజిక, ఆదాయ అసమానతలు తగ్గితేనే పేదరికం రూపుమాపబడుతుంది. అసమానతలను అర్థం చేసుకుంటూ సంపదను సమానంగా పంచడం, సంపన్నుల నుంచి పన్నును సేకరించి విద్య/వైద్యానికి వినియోగించడం, సామాజిక భద్రతకు నిధులు కేటాయించడం, సమానత్వ సాధనకు చట్టాలకు పదును పెట్టడం లాంటి పలు చర్యలను ప్రభుత్వాలు ప్రాధాన్యతాక్రమంలో తీసుకోవాలి. దేశంలోని 98 బిలియనీర్లకు 4 శాతం పన్ను విధించగా సమకూరే నిధులతో 17 ఏండ్ల వరకు మధ్యాహ్న భోజన పథకాన్ని లేదా 10 ఏండ్ల పాటు మిషన్ పోషన్ 2.0 పథకాన్ని కొనసాగించవచ్చని, 1 శాతం పన్నుతో 7 ఏండ్ల పాటు ఆయుశ్మాన్ భారత్ పథకాన్ని లేదా ఒక ఏడాది పాఠశాల విద్య పథకాన్ని అమలు చేయవచ్చని గమనించాలి. 10 కోట్ల కన్న అధిక ఆదాయం పొందుతున్న దేశ సంపన్నులకు 2 శాతం పన్ను విధిస్తే దేశ బడ్జెట్ 121 శాతం పెరుగుతుందని తెలుస్తున్నది. ఓటు బ్యాంకు రాజకీయాలకు స్వస్తి పలికి, రేపటి భవితను తలచి, అసమానతల్ని నిర్దయగా నరికి, సమానత్వపు మొ?క్కల్ని నాటి పోషిస్తూ సుందర, సుస్థిర, ప్రశాంత ప్రపంచాన్ని నిర్మించుకుందాం.



– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

# బీఆర్ఎస్‌కి తెలంగాణ రాష్ట్ర మాల సంఘం జేఏసీ మద్దతు



సంగారెడ్డి నవంబర్ 27(నేటి నిజం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర మాలల సంఘాల జేఏసీ నాయకులు ఆదివారము నాడు సాయంత్రం సంగారెడ్డి తార డిగ్రీ కళాశాల ప్రాంగణంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు . ఈ సమావేశం లో రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మెన్ చెరుకు రామ్ చేందర్ మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న బిఆర్ ఎస్ ప్రభుత్వానికి తమ మధత్తు తెలిపారు. రానున్న రోజుల్లో మలాల సమస్యలు పరిష్కారానికి బి అర్ ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు.

33 జిల్లాలో బి అర్ ఎస్ అభ్యర్థులను కలిసి తమ మదత్తు తెలియచేశామన్నారు. సంగారెడ్డి లో బి అర్ ఎస్ పార్టీ అభ్యర్థి చింతా ప్రభాకర్ కి మద్దతు తెలుపుతూ , సంగారెడ్డి నియోజకవర్గ మాలలు చింతా ప్రభాకర్ కి తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# మలయాళ చిత్రం ఆటమ్ ఐ ఎఫ్ ఎఫ్ ఐ 54లో భారతీయ పనోరమా ఫీచర్ ఫిల్మ్ విభాగాన్ని ప్రారంభించింది

న్యూఢిల్లీ, నవంబర్ 27ఐ ఎఫ్ ఎఫ్ ఐ 54లోని ఇండియన్ పనోరమా విభాగం సినీ–ప్రియులకు అద్భుతమైన సినిమా అనుభూతిని అందిస్తుంది, ఇది నిన్న మలయాళ చిత్రం ఆట్టంతో ప్రారంభం అయ్యింది. ఆనంద్ ఎకర్షి దర్శకత్వం వహించిన అట్టం ఒక వ్యక్తి మరియు సమూహం మధ్య కొన్ని అసౌకర్య పరిస్థితులలోని సంఘర్షణ ను అన్వేషిస్తుంది.

గోవాలో జరిగిన 54వ అంతర్జాతీయ చలన చిత్రోత్సవం లో మీడియాతో మాట్లాడుతూ ఆటమ్ సినిమా దర్శకుడు ఆనంద్ ఎకర్షి , "ఈ చిత్రం యొక్క ప్రధాన ఇతివృత్తం ఏ లింగం లేదా పితృస్వామ్యానికి సంబంధించినది కాదు. ఇది వ్యక్తి మరియు సమూహం మధ్య సంఘర్షణ పొరలలో రూపొందించబడింది, ఇక్కడ సమూహం పురుషులు మరియు వ్యక్తి ఒక మహిళ. కథాంశం లింగ అధ్యయనంకి సంబంధించినదని, అయితే చిత్రం ప్రాంతం లేదా లింగ నిర్దిష్టమైనది కాదని అన్నారు.

వినయ్ ఫోర్ట్ మరియు జరీన్ షిహాబ్ నేతృత్వంలోని తారాగణానికి మార్గనిర్దేశం చేస్తూ 140 నిమిషాల నిడివి గల ఈ సినిమ దృశ్య కావ్యానికి ఎకర్షి దర్శకత్వం వహించారు. చిత్రం యొక్క కథాంశం గురించి మాట్లాడుతూ, ఇది ఒక వ్యక్తి మరియు సమూహం మధ్య పెరుగుతున్న సంఘర్షణ ని ప్రదర్శిస్తుందని ఆయన చెప్పారు. "ఇది 12 యాంగ్రీ మెన్ నుండి ప్రేరణ పొందలేదు, కానీ ఇది సహజమైన పురోగతి, కానీ ఆ సినిమాతో పోల్చడం గౌరవంగా ఉంది" అని ఒక ప్రశ్నకు ప్రతిస్పందిస్తూ ఆయన జోడించారు. కోవిడ్ మహమ్మారి కాలంలో స్నేహితులతో ఒక పర్యటనలో సాధారణ సంభాషణలో ఈ చిత్రం యొక్క ఆలోచన వచ్చిందని సినిమా ఎలా రూపొందించబడింది అనే ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన వివరించారు.

కథానాయకుడు వినయ్ ఫోర్ట్, ఈ చిత్రం యొక్క కథా వస్తువు పుట్టుక గురించి మాట్లాడుతూ, అతను తన 20 సంవత్సరాల థియేటర్ స్నేహితులతో కలిసి ఒక పర్యటనలో ఉన్నానని పేర్కొన్నాడు, అక్కడ "మా స్నేహం, కలయిక మరియు కళను ఏదో ఒక విధంగా సూచించాలని మేము నిర్ణయించుకున్నాము. సినిమా చేయాలనే తలంపు రావటం" గ్రూప్‌లో అత్యంత "సృజనాత్మకంగా మరియు బాగా చదివే" ఆనంద్‌పై దాని బాధ్యత పడింది, అని ఫోర్ట్ జోడించారు. ఈ ఆలోచనే ఎట్టకేలకు ఆట్టం సినిమాగా రూపుదిద్దుకుంది. "అట్టం చాలా వ్యక్తిగతమైనది మరియు ఇది నా హృదయానికి దగ్గరగా ఉండే కుటుంబ ప్రాజెక్ట్" అని ఆయన చెప్పారు.

"ప్రతి నటుడి బలం మరియు పరిమితిని ఆయన అర్థం చేసుకున్నారు మరియు ఒక వీక్షకుడిగా అది గొప్ప ప్రదర్శనగా మార్చబడింది" అని ఆనంద్ దర్శకత్వ ప్రతిభ ను ఫోర్ట్ మెచ్చుకున్నారు. నటుడిగా అతనిని ఏది ప్రేరేపిస్తుంది అనే ప్రశ్నకు సమాధానం గా "ఉత్తేజకరమైన స్క్రిప్ట్, సవాలు చేసే పాత్ర మరియు ఇతర అంశాలు ముఖ్యమైనవి", అని ఫోర్ట్ వ్యాఖ్యానించాడు. ఈ చిత్రం గురించి జరీన్ షిహాబ్ మాట్లాడుతూ, "సినిమాకు అద్భుతమైన స్పందన వచ్చింది" అని అన్నారు.

# కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో బీసీ కులగణన చేర్చడం హర్షణీయం

## –కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీని కలిసి అభినందనలు తెలిపిన ఆళ్ల రామకృష్ణ

హైదరాబాద్ నవంబర్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );కాంగ్రెస్ పార్టీ ఆహ్వానం మేరకు హైదరాబాద్ బంజారా హిల్స్ లోని హోటల్ తాజ్ కృష్ణలో 26 తొలగించబడిన సంఘాల పోరాట కమిటీ అధ్యక్షుడు ఆళ్ల రామకృష్ణ మరియు అతని బృందం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని కలిసింది.. ఈ సందర్భంగా 26 తొలగించబడిన సంఘాల పోరాట కమిటీ అధ్యక్షుడు శ్రీ ఆళ్ల రామకృష్ణ మరియు అతని బృందం ఎన్నికల ప్రచారం లో బాగంగా కాంగ్రెస్ పార్టీ అబ్యర్తుల గెలుపుకోసం చేస్తున్న ప్రచారం గురించి రాహుల్ గాంధీ కి వివరించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అబ్యర్తుల గెలుపుకోసం ఆళ్ల రామకృష్ణ అతని బృందం చేస్తున్న కృషిని రాహుల్ గాంధీ అభినందించారు వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సంగార్భంగా భారతదేశంలో కుల గణన కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించిన మొదటి వ్యక్తిగా ఆళ్ల రామకృష్ణ తనను తాను పరిచయం చేసుకున్నారు. 1414/2021 మరియు కుల గణన సమస్యపై ఇటీవలి



పరిణామాలను రాహుల్ గాంధీ కి వివరించారు. అలాగే కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో కుల గణన అంశాన్ని చేర్చినందుకు రాహుల్‌జీని అభినందించారు మరియు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే 26 బీసీ తొలగించిన కులాలను తిరిగి చేర్చాలని అభ్యర్థించారు. ంమోఃఊం జాతీయ సలహాదారుగా శ్రీ ఆళ్ల రామకృష్ణ మరియు జాతీయ అధ్యక్షుడు గౌడ కిరణ్ కుమార్ కూడా రాహుల్‌జీని కలుసుకున్నారు మరియు అఖిల భారత స్థాయిలో విద్యార్థుల సమస్యలపై వివరణాత్మక ప్రాతినిధ్యాన్ని సమర్పించారు. చివరగా రాహుల్‌జీ దీక్ష కోసం ప్రత్యేకంగా ఆళ్ల రామకృష్ణను అభినందించారు

# యే వతన్ మేరే వతన్.. వీరత్వానికి చలనచిత్ర నీరాజనం

న్యూఢిల్లీ, నవంబర్ 27అపారమైన సినిమా అనుభవాన్ని పొందేందుకు చరిత్ర నుంచి స్ఫూర్తిని పొందే కళపై యే వతన్ మేరే వతన్ నిర్మాతలు గోవాలో జరిగిన 54వ అంతర్జాతీయ భారత చలన చిత్రోత్సవం (ఐఎఫ్ఎఫ్ఐ)లో మనోరంజకమైన చర్చలో లోతుగా పరిశీలించారు. ఈ ప్యానెల్ చిత్ర దర్శకుడు కన్నన్ అయ్యర్, నిర్మాత కరణ్ జోహార్, కథానాయకి సారా అలీ ఖాన్, ప్రైమ్ వీడియో హెడ్ ఆఫ్ ఒరిజినల్స్ (భారత్ ఉ ఆగ్నేయ ఆసియా) అధిపతి అపర్ణ పురోహిత్, ధర్మ ప్రొడక్షన్స్ సిఇఒ అపూర్వా మెహతా ఉన్నారు. ఈ చర్చకు ప్రైమ్ వీడియో ఇండియా సహకారంతో రోహిణీ రామనాథన్ నిర్వహించారు.

ప్రముఖ గాంధేయవాది, స్వాతంత్ర్య సమరయోధురాలు ఉషా మెహెతా (25 మార్చి 1920– 11 ఆగస్టు 2000) క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో రేడియో ప్రసారాలను నిర్వహించిన పాత్రకు ప్రసిద్ధురాలయ్యారు. న్యాయం కోసం నిబద్ధత, గాంధేయవాదిగా ఆమె ఆదర్శప్రాయమైన వ్యక్తిత్వం ఆమెను స్ఫూర్తిదాయకమైన వ్యక్తిగా చేస్తుంది. వలస పాలన నుంచి స్వేచ్ఛను పొందేందుకు ఆమె చేసిన వీరోచిత కృషిని గుర్తిస్తూ భారత రత్న 1998లో ఆమెకు దేశంలో రెండవ అత్యున్నత పౌర పురస్కారమైన పద్మ విభూషణ్‌ను ఇచ్చి సత్కరించింది. భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిన ఈ అసాధారణ మహిళ కథకు ఈ చిత్రం జీవం పోసింది.

సెషన్‌లో కిక్కిరిసిన ప్రేక్షకులతో మాట్లాడుతూ, సినిమా నిర్మాతలు సినిమా వెనుక ఉన్నవారి దృక్కోణాలను, స్ఫూర్తిని పంచుకున్నారు. సినిమా తీసేందుకు స్ఫూర్తిని, కల్పనను గురించి వారితో పంచుకుంటూ, మీ హృదయం ఉండాల్సిన చోట ఉంటే... ప్రతీదీ అద్భుతంగా ప్రవహిస్తుంది. ఒక స్క్రిప్ట్ కు సంబంధించి మీ హృదయాన్ని వృద్ధి చేసుకోవడం కీలకం అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో తరచుగా పట్టించుకోని మహిళలకు గుర్తింపుగా ప్రధాన కథానాయిక ఉషా మెహతాను పట్టి చూపడం ఈ చిత్రం ప్రత్యేకత.

సినిమాలో ఉషా మెహతా పాత్ర పోషించిన సారా అలీ ఖాన్ మాట్లాడుతూ, పట్టించుకోని స్వాతంత్ర్య సమరయోధారాళ్ళను, వారి సాహసోపేతచర్యలు, త్యాగాలకు సంబంధించిన వెలుగులోకి కథనాలపై వెలుగును ప్రసరించాలన్న చిత్ర నిబద్ధతను పట్టి చూపారు. ముఖ్యంగా భారతదేశ స్వాతంత్ర్య పోరాట నేపథ్యంలో తాను ఇష్టపడే వాటి కోసం పోరాడేందుకు అవసరమైన మానసిక దృఢత్వాన్ని ఆమె నొక్కి చూపారు.

ఐఎఫ్ఎఫ్ఐలో వ్యాపించిన ఉత్సాహపూరితమైన శక్తిని పంచుకుంటూ, ప్రతిఘాతుక ఉషా మెహతా పై దృష్టితో వాస్తవ ఘటనలతో ప్రేరితమైన ఉద్వేగభూరిత కథనం యే వతన్ అంటూ కరణ్ జోహార్ అభివర్ణించారు. వాస్తవ కథనాల వర్ణన అయిన సినిమా గురించి చెప్తూ, దేశం కోసం ఉద్వేగంతో, అంకిత భావంతో పని చేసే వ్యక్తులు ఎదుర్కొనే ఆటంకాలను వివరించారు.

చరిత్రలో వెలుగులోకి రాని కథనాలను, ప్రజలను సమీకరించడంలో మహిళల శక్తిని ప్రదర్శించవలసిన ప్రాముఖ్యతను అపర్ణా పురోహిత్ నొక్కి చెప్పారు. ఒక కాలానికి సంబంధించిన సినిమాను తీసేందుకు ప్రతి ఫ్రేమ్‌లోనూ విశ్వసనీయతను కల్పించడం, ఈ సినిమా కోసం 1940ల నాటి దక్షిణ బాంబేను పునఃసృష్టించడంలో తమ శ్రమను అపూర్వ మెహతా పంచుకున్నారు.

యే వతన్ మేరే వతన్ కేవలం వ్యాపారాత్మక సినిమా కాదని, హృదయపూర్వక సృజనాత్మక నిర్ణయమని సినిమా నిర్మాత, దర్శకులు సామూహికంగా సెషన్ ముగింపులో తెలియచేస్తూ, చరిత్రలో కలిసిపోయిన వెలుగులోకి రాని స్వాతంత్ర్య సమరయోధుల గాథలను ముందుకు తెచ్చే శక్తిమంతమైన కథనాన్ని వినవలసిందిగా భారత్‌కు విజ్ఞప్తి చేశారు.

# పేదల అభ్యున్నతికి కృషి చేస్తా

## -నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

## -శేరిలింగంపల్లి ఇండిపెండెంట్ అభ్యర్థిగా మేకల వెంకటసుబ్బమ్మ

హైదరాబాద్, నవంబర్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ): పేదల అభ్యున్నతికి కృషి చేస్తానని, నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని శేరిలింగంపల్లి ఇండిపెండెంట్ అభ్యర్థిగా మేకల వెంకటసుబ్బమ్మ(మేకల విజయలక్ష్మి) తెలిపారు ఎన్నకల ప్రచారం లో బాగంగా శేరిలింగంపల్లి లో భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేత్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు.. ఈ సందర్భంగా వెంకటసుబ్బమ్మ మాట్లాడుతూ నేను క్రింది స్థాయి నుండి వచ్చానని పేదల సాధక బాధకాలు తెలిసిన దానిగా ప్రజా సేవలో ఉన్న తనను ప్రజలు ఆదరించాడ పట్ల ఆమె అభినందనలు తెలిపారు.నియోజకవర్గ ప్రజలు తనని గుర్తించి ఆశీర్వదించాలని, తన ఆపిల్ గుర్తుకు ఓటు వేసి తనని గెలిపించాలని కోరారు. నాకున్న రాజకీయ అనుభవంతో ఎంతో మంది పేదవాళ్లకు ఎన్నో విధాలుగా పనిచేస్తూ వచ్చాను ప్రతి ఒక్క విలేజ్ నుంచి జిల్లాస్థాయి వరకు అలానే రాష్ట్రస్థాయిలో అన్ని జిల్లాల్లో తిరిగి ఆర్గనైజేషన్ పనిచేయ టం జరిగిందని తెలిపారు. అలానే 2016 నుండి లోక్ జనశక్త పార్టీ వారు నన్ను పార్టీలో తీసుకోవడం జరిగింది గత కొన్ని సంవత్సరాలుగా పార్టీకి పనిచేస్తూ వచ్చాను పార్టీ వారు బిజెపితో అలియన్స్ ఉండటం వల్ల ఎన్నికల్లో మాకు నా పోటీ చేయడానికి అవకాశాలు లేకుండా పోయినం దువల్ల ఈరోజు నేను బయటకు వచ్చి ఇండిపెండెంట్గా నామినేషన్ వేయడం జరిగిందని తెలిపారు. ..ఓటుకు నోటు లేదు ఈరోజు నా నినాదంతో నేను ముందుకెళ్ళాను ఇప్పుడున్న ప్రజెంట్ పార్టీలన్నీ ఓటును డబ్బుతో కొనాలని చూస్తున్నారు అలానే ప్రజలు కూడా ఆ డబ్బులకు బానిస అయిపోయి ఓటు నమ్ముకుంటున్నారు ...అది చాలా దారుణమైన పరిస్థితి దయచేసి పేదవాళ్లందరూ వైపు నేను పని చేయడానికి ముందుకు వచ్చి ఉన్నాను . మహిళలపై ఎన్నో రకాలుగా దాడులు చేస్తున్నారు అలానే



ప్రజాస్వామ్యం రక్షణ లేకుండా పోయింది ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నేను ముందుకు నడవాలని ఆలోచించాను పేదవాళ్లందరికీ ఎన్నో స్కీమ్స్ ఉన్నాయి ఆ స్కీమ్స్ ఇంప్లిమెంటేషన్ చేయాలని ప్రతి ఒక్క స్లమ్ ఏరియా కాలనీలో రోడ్స్ కానీ డ్రైనేజీ కానీ వాటర్స్ గాని కరెంటు గాని ఇవన్నీ చాలా ప్రాబ్లమ్స్ ఉన్నాయి అలానే ప్రైవేట్ స్కూల్స్ ఫీజులు బాగా అధికంగా వసూలు చేస్తున్నారు అలానే గవర్నమెంట్ గురుకుల స్కూల్స్ లో ఫుడ్ పాయిజన్ ప్రాబ్లమ్స్ కూడా మెయింటెన్సరిగా లేదు నిరుద్యోగ సమస్య ఉన్నది వీటినన్నిటిని ఈ రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాలను అధర్మాలను చూడలేక నేను కూడా ముందుకెళ్లి ప్రజలకు సేవ చేయాలని నినాదంతో నేను ముందుకు రావడం జరిగింది. ఒక అంబేద్కర్ వాదిగా ప్రజాసేవ చేద్దామని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అలానే ఓసి మహిళలు ఎంతోమంది ఇబ్బందుల్లో ఉన్న వాళ్ళందరికీ ప్రజాసేవ చేయడానికి ముందుకు వచ్చి ఉన్నాను ప్రజాస్వామ్యాన్ని కా పాడాలని మేకల వెంకటసుబ్బమ్మ విజ్ఞప్తి చేసారు.

# ప్రత్తిపాడు వైసీపీలో ప్రకంపనలు.. ఇద్దరు ఎంపీపీలతో సహా నలుగురు రాజీనామా..!

కాకినాడ, నవంబర్ 25: ప్రత్తిపాడు నియోజకవర్గంలో వైసీపీకి షాక్ తగిలింది. ఇద్దరు ఎంపీపీలతో సహా నలుగురు వైసీపీకి రాజీనామాలు చేస్తున్నట్లుగా ప్రకటించారు. ఇవాళ వైఎస్సార్ పార్టీకి ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి నరసింహామూర్తి (బుజ్జి), గంటిమళ్ళ రాజ్యలక్ష్మి, తూర్పు లక్ష్మీపురం సర్పంచ్ డాక్టర్ వీరంరెడ్డి సత్య నాగ భార్గవి, భద్రవరం ఎంపీటీసీ కొప్పుల బాబ్జీలు రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు.

తమ రాజీనామాలకు ప్రత్తిపాడు ఎమ్మెల్యే పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ అవలంబిస్తున్న తీరే కారణమని వారు చెప్పారు. శని వారం కాకినాడలో ఉన్న ఓ హోటల్లో వారు వివరాలను వెల్లడించారు.

ఈ సందర్భంగా బుజ్జి, రాజ్యలక్ష్మి, నాగ భార్గవి, బాబ్జీలు మాట్లాడుతూ.. ఎన్నో ఆశలతో వైకాపా ప్రభుత్వంతో పాటు నియోజవర్గ ఎమ్మెల్యేగా పర్వతను గెలిపించుకున్నామని చెప్పారు. తాము ఎన్నికైన సుమారు మూడున్నర సంవత్సరకాలం నుంచి ఎమ్మెల్యే పర్వత వల్ల ఎన్నో అవమా నాలు, వేధింపులకు గురవుతు న్నామన్నారు. అయినా ఓర్చుకొని ఈ విషయాన్ని రీజనల్ కోఆర్డినేటర్ పీవీ మిథున్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు కురసాల కన్నబాబులకు తెలియజేసినా ఏమాత్రం పట్టించుకోలేదన్నారు.

ప్రస్తుతం వైకాపా పార్టీకి మాత్రమే రాజీనామా చేస్తున్నామని, పదవులకు రాజీనామా చేసే విషయంలో తమ తమ అను చ~రుల అభిప్రాయాలు తీసు కొని నిర్ణ యాన్ని ప్రకటిస్తామన్నారు.పార్టీ నిర్వ హించిన సామాజిక బస్సు యాత్రకు తమకు ఎమ్మెల్యే పర్వత నుండి కానీ, పార్టీ నుండి కానీ పిలుపు రాలేదన్నారు. ఇలా తమను దూరం పెట్టడంతో మన స్థాపానికి గురై రాజీనామా నిర్ణయాన్ని తీసుకున్నట్లు బుజ్జి, రాజ్యలక్ష్మి, నాగ భార్గవి, బాబ్జిలు తెలిపారు.

# అది 'యువగళం' కాదు 'హాస్యగళం' హాయిగా నవ్వుకోండి-అంబటి రాంబాబు

గుంటూరు, నవంబర్ 27: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం మలివిడత పాదయాత్ర నేటి నుంచి ప్రారంభమైంది. స్కిల్ స్కాం కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్ట్ చేసిన నేపథ్యంలో సెప్టెంబర్ 9న నారా లోకేశ్ యువగళం పాదయాత్రను ఆపివేశారు.అనంతరం చంద్రబాబు బెయిల్ ఇతర వ్యవహారాల నిమిత్తం పాద యాత్రకు తాత్కాలికంగా విరామం ప్రకటించారు. అనంతరం చంద్రబాబు నాయుడుకు రెగ్యులర్ బెయిల్ మంజూరుకావడంతో ఇక లోకేష్ యువగళం పాదయాత్ర డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం పొదాడ నుంచి మలివిడత పాదయాత్ర పున: ప్రారం భమైంది. ఈ యువగళం పాదయాత్ర పున: ప్రారంభం సందర్భంగా రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు సెటైర్లు వేశారు. ఎక్స్ వేదికగా మంత్రి అంబటి రాంబాబు స్పందించారు.' ప్రారంభమయిన "హాస్య గళం"విని, చూసి.. నవ్వుకోండి !' అని మంత్రి అంబటి రాంబాబు ఎద్దేవా చేశారు.

# 'ఆర్చీ' కామిక్ నాకు అత్యంత ముఖ్యమైనది, ఒక చలనచిత్ర కథగా దానిని రాయడం నాకు దక్కిన గౌరవం, సవాలు: ఇఫ్ఫి 54లో మాట్లాడిన జోయా అక్తర్




న్యూఢిల్లీ, నవంబర్ 27ఆర్చీ కామిక్‌లోని అమాయకత్వం, స్నేహం, ప్రేమపై నేటి యువతరం కోసం రెండు గంటల నిడివి గల చలనచిత్రం తీయాలని ఆర్చీస్ ఆకాంక్షించారని ఆరుసార్లు ఫిల్మ్‌ఫేర్ పురస్కారం గెలుచుకున్న డైరెక్టర్ జోయా అక్తర్ చెప్పారు. గోవాలోని 54వ ఇఫ్ఫిలో, నిన్న జరిగిన 'ది ఆర్చీస్ – మేడ్ ఇన్ ఇండియా' అనే అంశంపై జరిగిన పత్రిక సమావేశంలో ఆమె మాట్లాడారు.

ఆర్చీ కామిక్ సారాంశాన్ని అర్థం చేసుకోవడం, ఇప్పటికే అది సాధించిన భారీ విజయాన్ని కొనసాగించడం, ప్రేక్షకులకు గొప్ప అనుభవంగా మార్చడం చాలా సవాలుతో కూడిన పని అని జోయా అక్తర్ వివరించారు. తన బాల్యం లో చాలా భాగం ఆర్చీ కామిక్‌తో గడిచిందని, ఆ పాత్రలను ప్రపంచవ్యాప్తంగా ఇష్టపడతారని అన్నారు. ఆ కామిక్ పాత్రలతో నేటి యువతరానికి నచ్చేలా చలనచిత్రాన్ని తీసుకురావడానికి కథ రాయడం సరికొత్త అనుభవాన్ని ఇచ్చిందని చెప్పారు.

"ఆర్చీ కామిక్స్ పాత్రలు, కథలు ప్రపంచవ్యాప్తంగా, ముఖ్యంగా భారతదేశంలో 50 సంవత్సరాలకు పైగా అభిమానం సంపాదించడం గర్వకారణం. ఈ చిత్ర నిర్మాతలు ప్రతి పాత్ర ఔచిత్యం, సమగ్రతను చెక్కుచెదరకుండా కొనసాగించారు. న్యూయార్క్‌లోని ఆర్చీ బృందం ఈ చిత్రాన్ని చూసి చాలా గర్వపడింది" అని ఆర్చీ కామిక్ సీఈవో జోన్ గోల్డ్‌వాటర్ చెప్పారు."ఆర్చీ కామిక్స్‌తో మొట్టమొదటిగా చలనచిత్రం తీయడం ద్వారా మేము గ్లోబల్ ఫ్రాంచైజీని పొందాం, నెట్‌ఫ్లిక్స్ ఇండియాకు ఇది ఒక మైలురాయి. ఇది భారతదేశ సంస్కృతి నుంచి వస్తున్న చిత్రం, ప్రపంచ ప్రేక్షకులకు కూడా నచ్చుతుంది" అని నెట్‌ఫ్లిక్స్ ఇండియా కంటెంట్ డైరెక్టర్ రుచిక కపూర్ షేక్ చెప్పారు.

ప్రపంచ ప్రసిద్ధి పొందిన 'ది ఆర్చీస్' కామిక్ సిరీస్‌కు భారతీయ రూపంగా ది ఆర్చీస్‌ను రూపొందించారు. ఇది, 1960ల్లో ఈ కథ జరిగినట్లు తీసిన చలనచిత్రం. భారతదేశంలోని కల్పిత కొండ ప్రాంతమైన రివర్‌డేల్‌లో కథ జరుగుతుంది. అక్కడ యువకుల ప్రేమ, వేదన, స్నేహం, ఘర్షణలతో సినిమా నడుస్తుంది. సంగీత ప్రధానంగా సాగే ఈ చిత్రం నెట్‌ఫ్లిక్స్‌లో డిసెంబర్ 7, 2023న విడుదల అవుతుంది.

# మణిపురి చిత్రం ఆంద్రో డ్రీమ్స్ ప్రదర్శనతో 54వ ఐఎఫ్ఎఫ్ఐలో ప్రారంభమైన నాన్-ఫీచర్ ఫిల్మ్ ఇండియన్ పనోరమా

న్యూఢిల్లీ, నవంబర్ 2760 ఏళ్ల శ్రీమతి లైబీ ఫంజౌబం ఈశాన్య రాష్ట్రమైన మణిపూర్‌లో ఉన్న ఆంద్రో అనే మారుమూల గ్రామంలో చేనేత ,హస్తకళల దుకాణాన్ని నడుపుతున్నారు. చూస్తుంటే ఇది మామూలు కథలా అనిపిస్తుంది. అయితే శ్రీమతి లైబీ ఫంజౌబమ్ సాధారణ మహిళ కాదు. పురాతన గ్రామంలో పాతుకుపోయిన పితృస్వామ్యానికి, ఆర్థిక కష్టాలు, సనాతన ధర్మానికి వ్యతిరేకంగా ఒక వైపు పోరాడుతూనే మరోవైపు శ్రీమతి లైబీ ఫంజౌబం పూర్తి మహిళా ఫుట్‌బాల్ క్లబ్‌ను నడుపుతోంది.

ఒక చిన్న వార్తాపత్రికలో శ్రీమతి లైబీ ఫంజౌబం కి సంబంధించి ప్రచురితం అయిన వార్త జాతీయ అవార్డు గ్రహీత దర్శకురాలు శ్రీమతి మీనా లాంగ్‌జామ్ దృష్టిని ఆకర్షించింది, ఈ రోజు అదే వార్త ఆంద్రో డ్రీమ్స్‌గా వెండితెరపైకి ఎక్కింది. పోరాట పటిమ కలిగిన లైబీ అనే వృద్ధురాలు,బాలికలు మాత్రమే సభ్యులుగా ఉంటూ మూడు దశాబ్దాల చరిత్ర గల ఫుట్‌బాల్ క్లబ్ ఆంద్రో మహిళా మండల్ అసోసియేషన్ ఫుట్‌బాల్ క్లబ్ (ఒఓం–ఈఅ) చుట్టూ చిత్ర కథ నడుస్తోంది. యువ ఫుట్‌బాల్ క్రీడాకారిణి నిర్మల ఎదుర్కొన్న సవాళ్లు, సవాళ్లు ఎదుర్కోవడానికి ఆమె చేసిన కృషిని చిత్రంలో ప్రతి ఒక్కరినీ ఆకర్షించే విధంగా నిర్మించారు.

63 నిమిషాల నిడివితో ఆంద్రో డ్రీమ్స్ మణిపురి భాషలో నిర్మించారు. ఆంద్రో డ్రీమ్స్ ప్రదర్శనతో 54వ ఐఎఫ్ఎఫ్ఐలోనాన్–ఫీచర్ ఫిల్మ్ ఇండియన్ పనోరమా ప్రారంభమయింది. ఒక మహిళ కథ ఆధారంగా రూపొందిన డాక్యుమెంటరీకి ఒక మహిళ దర్శకత్వ బాధ్యతలు చేపట్టగా మరో మహిళా నిర్మాత గా వ్యవహరించారు.

స్ఫూర్తిదాయకమైన లైబీ ఫంజౌబాన్ కథ వివరించిన దర్శకురాలు లాంగ్‌జామ్ తన కుటుంబంలో తానూ నాల్గవ ఆడపిల్ల అని తెలిపారు.తన కుటుంబం తనను తరచూ విస్మరించిందని అన్నారు. అసమానతలు ఉన్నప్పటికీ ఆమె తన గ్రామంలో మెట్రిక్యులేట్ డిగ్రీ పూర్తి చేసిన మొదటి మహిళగా గుర్తింపు పొందారు. ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా చేరి తన గ్రామంలో చేనేత, చేతి వృత్తుల దుకాణం నెలకొల్పుతుంది. .

డాక్యుమెంటరీ నిర్మాణం పట్ల చిత్ర కథానాయిక లైబీ ఫంజౌబమ్ సంతోషం వ్యక్తం చేశారు. నిజ జీవితంలో ఆమె ఎదుర్కొన్న సవాళ్లు, సాధించిన విజయాలు ఈ చిత్రం ద్వారా బాహ్య ప్రపంచానికి తెలుస్తాయి.

గోవాలో జరుగుతున్న 54వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియాలో పిఐబి ఆధ్వర్యంలో మీడియాతో జరిగిన చర్చాగోష్టిలో లాంగ్‌జామ్ పాల్గొన్నారు.

''ఇది మా ప్రజల కథ. ఇంతవరకు మీడియాలో కనిపించని, వినిపించని మా ప్రజల కథ." అని లాంగ్‌జామ్ అన్నారు. "ఊహించని విధంగా చిత్రానికి దర్శకత్వ బాధ్యతలు వహించే అవకాశం లభించింది. దీంతో ప్రధాన మీడియాలో అస్పష్టంగా ఉన్న మణిపూర్ ప్రజల జీవితాలను చూపించే ప్రయత్నం చేయడానికి అవకాశం లభించింది." అని ఆమె తెలిపారు. " ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో లైబీ, ఆమె ఫుట్‌బాల్ క్లబ్‌లోని అమ్మాయిలు నిజ జీవితంలో చేసిన కృషి ఆంద్రో డ్రీమ్స్ ద్వారా ప్రపంచానికి తెలిసింది"" అని చిత్ర దర్శకుడు పేర్కొన్నారు.

డాక్యుమెంటరీ చిత్రాల నిర్మాణానికి సంబంధించిన అనేక అంశాలను లాంగ్‌జామ్ వివరించారు. "డాక్యుమెంటరీ నిర్మించడానికి కథాంశంపై అవగాహన పొందడానికి ఎక్కువ కాలం వెచ్చించాల్సి ఉంటుంది. వెంటనే పని ప్రారంభించడానికి వీలుండదు " అని లాంగ్‌జామ్ వివరించాబు. చిత్ర నిర్మాణ రంగంలో మీనా లాంగ్‌జామ్ ప్రత్యేక గుర్తింపు పొందారు. గతంలో లాంగ్‌జామ్ నిర్మించిన "ఆటో డ్రైవర్" చిత్రానికి జాతీయ అవార్డు లభించింది. జాతీయ అవార్డును గెలుచుకున్న మొదటి మణిపురి మహిళ మీనా లాంగ్‌జామ్.

"మహిళలు సమాజానికి "నిశ్శబ్ద స్తంభాలు" . వీరైనంత ఎక్కువ మందికి అవకాశాలు కల్పించి ముందుకు తీసుకురావాలని నేను భావిస్తున్నాను.అవసరమైన అవకాశాలను అందించాలని నేను కోరుకుంటున్నాను. నైపుణ్యాలు ఉన్నప్పటికీ నిధుల కొరత తో నైపుణ్యాలు వెలుగు చూడటం లేదు. అద్భుతమైన ప్రతిభను ప్రోత్సహించాలని, సహకారం అందించాల్సిన అవసరం ఉంది." అని ఆంద్రో డ్రీమ్స్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ జానీ విశ్వనాథ్ వ్యాఖ్యానించారు. మహిళలకు అవకాశం కల్పించాలి అన్న స్ఫూర్తితో ఆంద్రో డ్రీమ్స్ వంటి చిత్రాలకు నిధులు అందించానని అన్నారు.

చలనచిత్ర–ప్రియులకు అద్భుతమైన అనుభూతి అందించడానికి ఐఎఫ్ఎఫ్ఐ ఇండియన్ పనోరమా విభాగం నిన్న ప్రారంభమైంది. ఫీచర్ ఫిల్మ్ విభాగంలో మలయాళ చిత్రం ఆటమ్,నాన్–ఫీచర్ విభాగంలో మణిపురి చిత్రం ఆంద్రో డ్రీమ్స్‌తో నిన్న ఇండియన్ పనోరమా విభాగం ప్రారంభమైంది. ఈ సంవత్సరం 2023 నవంబర్ 20 నుంచి 28 వరకు జరిగే 54వ ఐఎఫ్ఎఫ్ఐ లో 25 ఫీచర్ చిత్రాలు , 20 నాన్–ఫీచర్ చిత్రాలను ప్రదర్శిస్తారు.

సినిమా రంగం సహకారంతో భారతదేశ సంస్కృతి,వారసత్వం తో పాటు భారతీయ చిత్రాలను ప్రోత్సహించడానికి 1978లో ఐఎఫ్ఎఫ్ఐ లో ఇండియన్ పనోరమా ఏర్పాటు అయ్యింది. ప్రారంభమైనప్పటి నుంచి ఇండియన్ పనోరమాలో ఆ సంవత్సరపు అత్యుత్తమ భారతీయ చిత్రాలు ప్రదర్శిస్తున్నారు.

# అవినీతిలో కూరుకుపోయిన వైసీపీ ప్రభుత్వం

## –బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి

అనకాపల్లి నవంబర్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం నాలుగున్నర ఏళ్లుగా అవినీతిలో కూరుకుపోయిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి ఆరోపించారు. పురందేశ్వరి మీడియాతో మాట్లాడారు. "రాష్ట్రంలో 400 మండలాల్లో కరువు పరిస్థితులు ఉంటే.. రాష్ట్ర ప్రభుత్వం 100 మండలాలనే కరువు ప్రాంతాలుగా గుర్తించడం అన్యాయం. ప్రజావేదిక కూల్చడంతో ప్రారంభించి.. గుళ్ళు, గోపురాలు, మూల విగ్రహాలు కూలదీసి పరిపాలన సాగిస్తున్నారు. విశాఖకు రైల్వే జోన్ కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తే రాష్ట్ర ప్రభుత్వం కనీసం ఇప్పటివరకు స్థలాన్ని కేటాయించకపోవడం దారుణం. రాష్ట్రంలోని నిరుపేదల కోసం 25 లక్షల గృహాలను కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తే ఇప్పటివరకు 20 శాతం పూర్తి చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది. రాష్ట్రంలో విధ్వంసకర పాలన నడుస్తుంది. ప్రభుత్వ అవినీతిని ప్రశ్నించిన వారిపై అక్రమ ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టి వేధిస్తున్నారు. మిగిలిన కరువు మండలాలపై కనీసం మంత్రివర్గ సమావేశం కూడా నిర్వహించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యనికి నిదర్శనం. ప్రభుత్వ విధి విధానాలు అవినీతిని ప్రశ్నిస్తే వాటికి సమాధానం చెప్పటం మానేసి నాపై వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారు. వైసీపీ నాయకుల ఆరోపణలు సమాధానం చెప్పాల్సిన అవసరం నాకు లేదు." అని పురందేశ్వరి పేర్కొన్నారు.

# చిలుకలగూడలో బిజెపి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డ రోడ్ షో



సికింద్రాబాద్ నవంబర్ 27(ఎక్స్ ప్రెస్ న్యూ స్);సికింద్రాబాద్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి మేకల సారంగా పాణి నీ గెలిపించాలని కోరుతూ నిర్వహించిన రోడ్ షో లో బిజెపి జాతీయ అధ్యక్ష్యులు జేపీ నడ్డా పాల్గొన్నారు. చిలుకల గూడ లో ప్రారంభమయిన రోడ్ షో వారసీ గూడ శివాజీ విగ్రహం వరకు కొనసాగింది.డప్పు, నృత్యాలు,కోలాటం తో జేపీ నడ్డకు ఘన స్వాగతం పలికారు. సికింద్రాబాద్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి మేకల సార పాణి నీ భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ రోడ్ షో లో వేలాది మంది ప్రజలు పాల్గొన్నారు.

# బీజేపి అధికారంలోకి రాగానే ఉచిత విద్య, వైద్యం అమలు చేస్తాం

## –ఇబ్రహీంపట్నం బిజెపి అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్



రంగారెడ్డి: నవంబర్ 25(ఎక్స్ ప్రెస్ న్యూ న్):ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కోహెడ, ఉమర్‌ఖాన్ గూడ (సంఘీనగర్) లలో పర్యటించారు. ఈ సందర్భంగా నోముల దయానంద్ గౌడ్ మాట్లాడుతూ బీజేపి అధికారం లోకి రాగానే ఉచిత విద్య, వైద్యం అమలు చేస్తామని, మహిళలకు 10 లక్షల ఉద్యోగాలు, ఉజ్వల లబ్దిదారుల కు ఏడాదికి ఉచితంగా 4 గ్యాస్ సిలిండర్లు, రైతులకు వరి పంటకు క్వింటాల్‌కు మద్దతు ధరపై వెయ్యి రూపాయల బోనస్, రైతులకు పాలిచ్చే ఆవును ఉచితంగా అందిస్తామని ఇప్పటికే బీజేపి మానిఫెస్టోలో ప్రకటించామని పునరుద్ఘాటించారు. సామాన్య ప్రజల సంక్షేమాన్ని, అభివృద్దిని దృష్టిలో ఉంచుకొని ప్రధాని నరేంద్ర మోడి ప్రభుత్వం పనిచేస్తుం దని, ఇప్పుడు బిజేపికి ఓటు వేసి గెలిపించుకోవాలని తెలిపారు. ఇబ్రహీం పట్నంలో కబ్జాదారుల భరతం పట్టాలంటే బిజేపికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో అర్జున్ రెడ్డి, నిట్టు శ్రీశైలం యాదవ్, సింగిల్ విండో చైర్మన్ బాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ బూర మహేష్, కౌన్సిలర్ శ్రీలతా అనిల్ కుమార్, నల్ల మల్లారెడ్డి, నల్ల బాల్ రెడ్డి, తూళ్ల సుధాకర్, వనమాల లక్ష్మారెడ్డి, బండారు దానయ్య, దానిష్, మున్న తదితరులు పాల్గొన్నారు.

# మహిళా రక్షణ చట్టాలను ప్రతి మహిళా తెలుసుకొని సద్వినియోగ పరుచుకోవాలి

## –నేషనల్ హ్యూమన్ రైట్స్ ఉమెన్ వింగ్స్ వైస్ ప్రెసిడెంట్ పంద్రంగి లక్ష్మీ సుకన్య

భద్రాచలం నవంబర్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); కేంద్ర ప్రభుత్వ మహిళలకోసం వారి రక్షణ కోసం తీసుక వచ్చిన చట్టాలను ప్రతి మహిళా తెలుసుకొని వాటిని సద్వినియోగ పరుచుకోవాలని బిజెపి మహిళా మోర్చా నాయకురాలు మరియు నేషనల్ హ్యూమన్ రైట్స్ ఉమెన్ వింగ్స్ వైస్ ప్రెసిడెంట్ పంద్రంగి లక్ష్మీ సుకన్య పిలుపు నిచ్చారు.అంతర్జాతీయ మహిళా హింస నిర్మూలన దినోత్సవ సందర్భంగా మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం మహిళల హక్కుల కోసం అనేక పథకాలు తీసుకొచ్చిందని అదేవిధంగా చట్టసభల్లో రిజర్వేషన్ పెంచిందని వారు రాజకీయంగా ఎదిగి మగవాళ్ళతో సమానంగా జీవించడానికి బిజెపి తన పూర్తి మద్దతుని తెలియజేస్తుందని ఆవిడ అన్నారు. సామాజిక రుగ్మత త్రిబుల్ తలాక్ పేరుతో ముస్లిం మహిళలకు జరుగుతున్న అన్యాయాన్ని చట్టం తీసుకురావడం ద్వారా అన్ని మతాల మహిళ పట్ల బిజెపి ప్రభుత్వానికి ఉన్నగౌరవాన్ని చాటి చెప్పిందని లక్ష్మీ సుకన్య అన్నారు. నేడు సమాజం లో మహిళలు అనేక విదాలుగా హింసలకు గురవుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేసారు. బిజెపి ప్రచారంలో ఆవిడ ఈరోజు మహిళలకు ప్రభుత్వం కల్పిస్తున్న అనేక పథకాలను వివరించారు.

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం.. ప్రజాభిమానంతో గెలుపు పక్కా

## –భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి నవంబర్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);కాంగ్రెస్ తోనే రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం వస్తుందని రోజు రోజుకు కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అన్నీ వర్గాల ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తుందని భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఈరోజు భువనగిరి పట్టణం 25వ వార్డులో ప్రచారం నిర్వహించిన ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల బలిదానాలు చూసి శ్రీమతి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే అభివృద్ధి ముసుగులో అవినీతి పరిపాలన సాగించిన కేసీఆర్ కు ఆయన కుటుంబానికి ప్రజలు బై బై పలుకుతున్నారని డిసెంబర్ 3 నాడు తెలంగాణ ప్రజలకు మరో విముక్తి లభించబోతుందని ఆయన అన్నారు. వివిధ ప్రజా సంఘాలు ఉద్యమకారులు బడుగు బలహీన వర్గాలు అందరూ సమిష్టిగా తెలంగాణను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలుకుతున్నారని భువనగిరి నియోజకవర్గం తో పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అన్ని స్థానాలు అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ గెలవబోతుందని ఆయన జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పావని రెడ్డి కాలేరు వినోద్ కుమార్, బెండ లాల్ రాజ్ కాలేరు నిఖిల్ కాల్యా నాగరాజు వెంకటేష్ గౌడ్, కాలేరు శ్రీలత వినోద్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజాభిమానం గల పైలదే మళ్లీ విజయం

## – సీనియర్ బీఆర్ఎస్ నాయకులు గుండు ముత్తయ్య గౌడ్

భువనగిరి నవంబర్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ప్రజాభిమానంతో పైల శేఖర్ రెడ్డి విజయం ఎప్పుడో ఖాయం అయిపోయిందని ఇప్పుడు తేల్చుకోవాల్సింది ఆయన మెజారిటీ మాత్రమేనని భువనగిరి సీనియర్ బీఆర్ఎస్ నాయకులు జర్నలిస్టుల సంఘం నేత గుండు ముత్తయ్య గౌడ్ అన్నారు. ఈరోజు వడయిగూడెంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గ అభివృద్ధికి తన సొంత నిధులు వెచ్చించి అవసరాలకు అన్ని విధాలుగా ఆదుకుంటూ ప్రజా సంక్షేమం కొరకు నిరంతరం కృషి చేస్తున్న పైళ్ల శేఖర్ రెడ్డి విజయం ఎప్పుడో ఖాయం అయిపోయిందని మంచి మెజారిటీతో ఆయన గెలవబోతున్నారని ఆయన జోస్యం చెప్పారు.ఇటు భువనగిరి డివిజన్ కేంద్రానికి అటు యాదాద్రి పుణ్యక్షేత్రానికి అతి సమీపంలో ఉన్న తమ గ్రామము అభివృద్ధికి నోచుకోకుండా ఎంతో వెనుకబడి ఉన్న సమయంలో పైల శేఖర్ రెడ్డి గారు సాయంతో గత నాలుగేళ్ల నుండి ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు సాధించుకున్నామని అటువంటి నేతను భారీ మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత తమ గ్రామం పైనే కాకుండా భువనగిరి మండలం అన్ని గ్రామాల ప్రజలపై ఉంటుందని అందుకోసం తాము నిరంతరం ప్రచారం చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో తిరిగి రాబోయేది కేసీఆర్ ప్రభుత్వమేనని హైట్రిక్ ప్రభుత్వంలో పైల శేఖర్ రెడ్డి కూడా హ్యాట్రిక్ సాధిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు

# గుండెపోటుతో ఉపాధి కూలీ మృతి

అమరావతి, నవంబర్ 27: నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం, దుద్యాల గ్రామానికి చెందిన మిద్దె. వెంకటరమణ (58) అనే వ్యక్తి ఎనర్జీ ఎస్ లో ఇవాళ ఉపాధి కూలిగా పని చేసుకొనుచుండగా, గుండె పోటుతో అక్కడికక్కడే కుప్పకూలి పడిపోయాడు. దీంతో ఆయనతో పాటు పనిచేస్తున్న కూలీలు గమనించి ఆయనను వెంటనే ఆత్మకూరు ప్రభుత్వ హాస్పిటల్ లో జాయిన్ చేశారు.

హాస్పిటల్లో చికిత్స పొందుతూ కోలుకోలేక మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఈయన ఉపాధి కూలీ ద్వారానే కుటుంబాన్ని పోషించుకొనుచున్నాడు. ఈ నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం సహాయం చేసి ఆదుకోవాలని కోరారు.

# సబ్బండ వర్గాల సంక్షేమ ప్రదాత కేసీఆర్

## –స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్



మక్తల్, నవంబర్ 27(ఎక్స్ ప్రెస్ న్యూ స్); సబ్బండ వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించిన ఘనత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కు దక్కుతుంది అని స్పోర్ట్స్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ అన్నారు. మక్తల్ నియోజకవర్గము ఆత్మకూరు మండలనికి సంబంధించి మక్తల్ నియోజకవర్గం ఆత్మకూరుమండలంలోని మొట్లంపల్లి, గుంటిపల్లి, దేవరపల్లి, మేడపల్లి .. గ్రామ ముఖ్య నాయకులతో సమావేశం అయి న రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ మక్తల్ నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ గ్రామాల ముఖ్య నాయకులతో ఆయన సమావేశం అయ్యారు.ఈ సమావేశలలో డాక్టర్ ఆంజనేయ గౌడ్ మాట్లాడుతూ రైతు బంధు,రైతు భీమా లాంటి సంక్షేమ పథకాలతో.. రైతు మోములో ఆనందం చూసిన ఘనత కెసిఆర్ గారిదని ఆయన వివరించారు.గురుకులాలతో సబ్బండ వర్గాలకు పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్యానందిస్తున్న ఘనత కెసిఆర్ కే దక్కుతుందని నేడు అన్ని వర్గాల అభివృద్ధికి అండగా నిలబడ్డ నాయకుడు కేసిఆర్ అని ఆయన తెలిపారు.24గంటల కరెంట్ ఇచ్చి రైతుల జీవితాల్లో వెలుగులు నింపిన నాయకుడు కేసిఆర్ అని ఆయన పొగిడారు.కాంగ్రెస్ అధికారం లో ఉన్న..కర్ణాటక, రాజస్థాన్, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాలలో 24గంటల కరెంటు ఎందుకు ఇవ్వడం లేదని ఆయన ప్రశ్నించారు.దేశంలోనే 450సంక్షేమ పథకాలు అందించిన ఘనత కెసిఆర్ గారిదని జరిగిన అభివృద్ధి నీ, నూతన మ్యాని ఫెస్టో నీ.. ఉధృతంగా ముందుకి తీసుకెళ్లాలని అయన కోరారు.ఎన్నికల తేదీ వరకు అందరూ ఏకతాటి మీద నిలబడి విశ్రమించక శ్రమించాలి. ఈ సందర్భంగా డాక్టర్ ఆంజనేయ గౌడ్ ఎన్నికల ప్రచార సరళిపై,గ్రామ సమస్యలపై సమీక్షించారు.కెసిఆర్ గారి చేసిన సంక్షేమాన్ని గడప గడపకి వివరించాలని, బిఆర్ఎస్ పార్టీ, చిట్టెం రామ్మోహన్ రెడ్డి గెలుపె లక్ష్యం గా పనిచేయాలని డాక్టర్ ఆంజనేయ గౌడ్ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు ఆయా గ్రామాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కమీషన్లకు అలవాటు పడ్డ ఎంఐఎం పార్టీ

## –నీతి, నిజాయితీతో సేవ చేస్తా ఆశీర్వదించండి

## –మలక్ పేట్ కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్



హైదరాబాద్: నవంబర్ 27(ఎక్స్ ప్రెస్ న్యూ స్);వేసిన రోడ్లను తవ్వి వాటిపై రోడ్డు వేస్తూ ప్రజాధనాన్ని కాంట్రాక్టర్లకు దోచి పెట్టడమే ఎంఐఎం పార్టీ ముఖ్య ఉద్దేశం అంటూ మలక్‌పేట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షేక్ అక్బర్ ఆరోపించారు. ప్రచారంలో భాగంగా శనివారం ఆయన ఓల్?డమలక్‌పేట్ డివిజన్‌లోని వాటర్ ట్యాంక్, సద్దాం హోటల్, నూర్ మజీద్, బారాగల్లీ, వాహెద్‌నగర్, న్యూ వాహెద్‌నగర్, జియా ఉల్ హగ్ మస్జీద్ ప్రాంతాలలో పాదయాత్ర నిర్వహించారు. కాలనీలు, బస్తీలలోని ప్రజల వద్దకు వెళ్లి మీ బిడ్డగా వస్తున్నానని, మీ విలువైన ఓటును కాంగ్రెస్ పార్టీకి వేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా అక్బర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎక్కడ చూసిన రోడ్లను అనవసరంగా తవ్వతూ, తిరిగి దానిపై కొత్తగా రోడ్డువేసి, నాసిరకం పనులు చేస్తూ ఇదే అభివృద్ధి అంటూ ఎంఐఎం పార్టీ చెప్పకుంటుందని తీవ్రంగా ఆరోపించారు. కమిషన్లకు అలవాటు పడి ప్రజాధనాన్ని దోచేస్తున్నారని మండిపడ్డారు.

పేద, మధ్య తరగతి ప్రజల ఆశయాలకు తగ్గట్టగా ప్రజాపాలన అందించేందుకు ఒక్క కాంగ్రెస్ పార్టీయేనని, ఈసారి కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, ప్రతి కాలనీ, బస్తీలలో అభివద్ధి చేసి చూపిస్తానన్నారు. ఎంఐఎం పార్టీకి ఓటమి భయం పట్టుకుందని మరో వారం రోజుల్లో మూట ముల్లె సర్దుకొని పోతుందంటూ జోస్యం చెప్పారు. నీతి నిజాయితీతో ప్రజలకు సేవలందిస్తూ మలక్‌పేట నియోజకవర్గాన్ని ఆదర్శవంతగా తీర్చిదిద్దుతారన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు మహ్మద్ షకీల్, నాయకులు రాజశేఖర్, బాబు శ్రీను, రాధిక, ఆకుల రాజేష్, సిపిఐ నాయకులు మన్నన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లోకి చేరిన ముత్తంగి , ఇక్రిసాట్ ఫెన్సింగ్ కాలనీ వాసులు.



సంగారెడ్డి, నవంబర్ 27: (నేటినిజం ప్రతినిధి) :రామచంద్రాపురం పట్టణ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీ ఇక్రిసాట్ ఫెన్సింగ్ కి చెందిన శివ, అనిల్ వారి బృందాలతో బీ ఆర్ ఎస్ పార్టీ నుండి పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాట శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పటాన్ చెరు మండలం ముత్తంగి గ్రామం జి.టి.ఎన్ ట్రేడ్ యూనియన్ నాయకుడు కొండల్ రెడ్డి, బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు సారా శ్రీనివాస్ గౌడ్ వారి బృందాలతో బీఆర్ఎస్ పార్టీ నుండి సుమారు 100 మంది పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాట శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# ముంపు ప్రాంతాలకు శాశ్వత పరిష్కారం చూపించాం

## -అంబర్ పేట బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేష్



అంబర్ పేట, నవంబర్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ప్రేమ్ నగర్ పటేల్ నగర్ ప్రాంతాల్లో ముంపు ప్రాంతాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపెట్టి కోట్ల రూపాయల నిధులు వెచ్చించి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం మెరుగుపరచామని అంబర్పేట బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేష్ అన్నారు. సోమవారం ఆయన అంబర్ పేట ప్రేమ్ నగర్ ప్రాంతంలో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్న మధ్య తరగతి బడుగు బలహీన వర్గాలు నివసించే అంబర్పేట ప్రేమ్ నగర్ పటేల్ నగర్ ప్రాంతాల్లో చిన్నపాటి వర్షానికే ముంపుకు గురవుతూ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటారని అనేక ఏళ్లుగా ఈ సమస్య పట్టిపీడిస్తున్న గతంలో పనిచేసిన శాసనసభ్యులు వీటిపై దృష్టి సారించలేదని కెసిఆర్ గారి సూచనలతో మంత్రి కేటీఆర్ గారి సహకారంతో నియోజకవర్గంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడానికి కోట్లాది రూపాయలు వెచ్చించి శాశ్వత పరిష్కారం కల్పించామని ఇది గమనించిన ప్రజలు కచ్చితంగా తిరిగి తమకు ఓటు వేస్తామని ప్రచారంలోకి వెళ్తున్న తమకు ఎదురొచ్చి చెబుతున్నారని ఆయన అన్నారు. నియోజకవర్గ సరిహద్దులు సమస్యలు కూడా సరిగా తెలియని అభ్యర్థులు ఎన్నికల సమయంలో వచ్చి ఓట్లు అడిగితే వారికి ప్రజలే సరైన గుణపాఠం చెప్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట డివిజన్ కార్పొరేటర్ విజయకుమార్ గౌడ్ డివిజన్ పార్టీ ప్రెసిడెంట్ సిద్ధార్థ ముదిరాజ్బీ ఆర్ఎన్ సీనియర్ నాయకులు లవంగ ఆంజనేయులు వంజరి నాగరాజు దౌరే గంగరాజు కరిపే చంద్రశేఖర్ పెట్టేర్ రాజు తదితరులు ఉన్నారు.

# ఏపీలో మెడికల్ సీట్ల అమ్మకం.. ఆరోపించిన చింతా మోహన్..




తిరుపతి, నవంబర్ 27: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మెడికల్ సీట్లు అమ్ముకున్నారని కాంగ్రెస్ పార్టీ సీడబ్ల్యూసీ సభ్యులు, కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ చింతామోహన్ ఆరోపించారు. తిరుపతిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీయే గెలిచి సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతుందని, అధికార బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఘోరంగా ఓటమి పాలవ్వున్నాయన్నారు. అధికారంలోకి వస్తే బీసీ వ్యక్తిని ముఖ్యమంత్రిని చేస్తానని ప్రకటించిన ప్రధాని నరేంద్ర మోడీ వ్యాఖ్యలపై చింతా మోహన్ ఘాటుగా స్పందించారు. ప్రస్తుత తెలంగాణ ఎన్నికల్లో బీజేపీ పార్టీకి కేవలం 4ఎమ్మెల్యే సీట్లు మాత్రమే వస్తాయని, మరి అలాంటప్పుడు బీసీ వ్యక్తిని సీఎంగా ఎలా చేస్తారంటూ ఎద్దేవా చేశారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజలు పూర్తి వ్యతిరేకతతో ఉన్నారని, అందుకే ఆ పార్టీకి కేవలం 24 సీట్లు మాత్రమే రానున్నాయని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి 4, ఎంఐఎం పార్టీకి 7, సీపీఐ కి 1 చొప్పున సీట్లు రానున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ 83సీట్లతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇది తాను సర్వే చేసి చెబుతున్న మాట కాదని, సీనియర్ మోస్ట్ జర్నలిస్ట్, ప్రొఫెసర్ నాగేశ్వరరావు నిజాయితీగా, నిష్పక్షపాతంగా చేసిన సర్వే ఫలితాలని ఆయన స్పష్టం చేశారు.

ఉపాధి నిమిత్తం టన్నెల్లోకి వెళ్ళిన కూలీలు ప్రమాదవశాత్తు అక్కడే చిక్కుకుపోయి రెండు వారాలు గడుస్తున్నా.. వారిని సురక్షితంగా బయటకు తీయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం వారికి ఆకలి తీర్చేలా ఆహారం సమకూర్చలేక, ప్రాణాలను కాపాడలేకపోవడం దారుణమన్నారు. ఒక వక్క చంద్రయాన్, సూర్యయాన్ అంటూ సాంకేతికత వైపు అడుగుపెట్టిన మన శాస్త్రవేత్తలు, భూమిపై టన్నెల్లో ఇరుక్కుపోయిన వారిని ఎందుకు బయటకు తీయలేక పోతున్నారని ప్రశ్నించారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక.. దేశంలో పేదలు, ధనికులు అనే వ్యత్యాసం పెరిగిపోయిందన్నారు. తన అనుచరులకు వేలకోట్ల రూపాయులు ఆదాయం దోచిపెట్టడంలో ఉన్న శ్రద్ధ పేదలపై ప్రధాని మోడీకి లేదన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ దేశంలోని మతాలను, కులాలను వర్గాలుగా విభజించి వాటితో లబ్ధి పొందాలని చూస్తోందని బీజేపీపై ఆయన ధ్వజమెత్తారు. మన్నవరం బిల్ ఫ్యాక్టరీ దుగ్గరాజపట్నంలను ఎందుకు అభివృద్ధిలోకి తీసుకురాలేదని ఆయన ప్రశ్నించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక మొట్టమొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ఆపై ఇందిరా గాంధీలు ఆదర్శవంతమైన పాలన చేశారని గుర్తు చేశారు. అలాంటిది వారి విగ్రహాలు పెట్టకుండా, ప్రజలు ఎప్పుడో మర్చిపోయిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలను ఏర్పాటు చేయడంపై ఆయన పాలకులను నిలదీశారు. ఒక్క తిరుపతిలోనే 4 వైఎస్ఆర్ విగ్రహాలు ఏర్పాటు చేయడమే ఇందుకు నిదర్శనమన్నారు.

152 మెడికల్ పీజీ సీట్లను అమ్ముకున్నారు..

దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 152 మెడికల్ పీజీ సీట్లను దొంగతనంగా అమ్ముకున్న ఘనత ఈ ప్రభుత్వానికి దక్కిందన్నారు. వైఎస్ మెడికల్ యూనివర్సిటీ పరిధిలోని నంద్యాల, విజయనగరం, రాజమండ్రి ప్రైవేటు మెడికల్ కళాశాలల్లో ఎండి, ఎమ్మెస్, మెడికల్ పీజీ సీట్లను ఒక్కో సీటును 2 నుంచి 3 కోట్ల రూపాయల వరకు దొంగతనంగా అమ్ముకున్నారని ఆరోపించారు. ఎంసీఐ అనుమతి లేకుండా సాగిన ఈ మెడికల్ సీట్ల అమ్మకాల దందాలో మొత్తం రూ.500 కోట్లు దండుకున్నారని ఆయన ఆరోపించారు. ఇలా నిస్సిగ్గుగా మెడికల్ సీట్లను దొంగతనంగా అమ్ముకునే హక్కు మీకు ఎవరిచ్చారు అంటూ హెల్త్ సెక్రటరీని ఉద్దేశించి ప్రశ్నించారు. ఇదంతా ఆరోగ్య శాఖ మంత్రికి తెలిసే జరిగిందా.. అంటూ అనుమానం వ్యక్తం చేశారు. ఇలా దొంగతనంగా మెడికల్ సీట్లు అమ్ముకోవడానికేనా మీరు ఎన్టీఆర్ యూనివర్సిటికి ఆ పేరు మార్చి వైయస్సార్ పేరు పెట్టుకున్నది అంటూ ధ్వజమెత్తారు. రాష్ట్రంలో చేపడుతున్న కులగణన పారదర్శకంగా జరగడం లేదని ఆరోపించారు. ఈ ప్రక్రియను ప్రభుత్వ ఉపాధ్యాయులతోనే చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు యార్లపల్లి గోపి, బండ పాకాల ప్రభాకర్, శాంతి, తేజోవతి పాల్గొన్నారు.

# మూడో వివాహం చేసుకున్న వైసిపి ఎమ్మెల్సీ వెంకట రమణ -సాక్షి సంతకం చేసిన రెండో భార్య

అమరావతి, నవంబర్ 27:వైసీపీ ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ ఈరోజు పెళ్లి చేసుకున్నారు. ఆయనకు ఇది మూడో పెళ్లి కావడం గమనార్హం. ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సుజాతను ఆయన పెళ్లాడారు. ఈ ఉదయం కైకలూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో వీరు ఒకటయ్యారు. ఈ పెళ్లికి వెంకటరమణ రెండో భార్య సాక్షి సంతకం చేశారు. అలాగే కుమారుడు కూడా ఈ పెళ్లి తంతులో పాల్గొన్నారు. కాగా, వెంకటరమణ తొలి భార్య మృతి చెందడంతో? ఆయన సునీత ను పెళ్లి చేసుకున్నారు. అయితే, కుటుంబ వివాదాల నేపథ్యంలో ఆయన సునీత నుంచి విడాకులు తీసుకున్నారు. తాజాగా సుజాతను పెళ్లాడారు.

# నేటితో ప్రచారానికి తెర.

సంగారెడ్డి నవంబర్ 27(నేటి నిజం ప్రతినిధి)ఎన్నికల ప్రచార సమరానికి మంగళవారం తెరపడనుంది. రేపు సాయంత్రం ఐదు గంటలకు మైకులన్నీ గప్చుప్ కానున్నాయి. ఇక, పోలింగ్కు ముందు రెండు రోజులు కీలకం కావడంతో ఓ వైపు ఓటుకు నోటు పంచుతూనే మరోవైపు పోల్ మేనేజ్మెంట్పై నేతలు నజర్ పెట్టారు. ఇప్పటికే కోట్లలో నగదు నియోజకవర్గాలకు చేరినట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. 30వ తేదీ ఉదయం 7 గంటల నుంచి 119 నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రారంభంకానుంది.

# మూడు నెలల్లో సైకో జగన్ పిచ్చాసుపత్రికే..

## – టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

అంబేద్కర్ కోనసీమ జిల్లా నవంబర్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: సైకో జగన్కు ఎక్స్ పైరీ డేట్ ఫిక్స్ అయ్యిందని.. మూడు నెలల్లో సైకో పిచ్చాసుపత్రికి ప్యాకప్ అంటూ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వ్యాఖ్యలు చేశారు. సోమవారం రాజోలు నియోజకవర్గం పొదలాడలో 210వ రోజు పాదయాత్రను యువ నేత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువగళం పాదయాత్రకు 79 రోజులు బ్రేక్ ఇచ్చినందుకు క్షమించాలన్నారు. పాదయాత్రలో అన్ని వర్గాల వారిని కలిసి వారి సమస్యలు తెలుసుకున్నానని.. టీడీపీ – జనసేన అధికారంలోకి వచ్చిన వెంటనే అందరి కష్టాలు తీరుస్తానని భరోసా ఇచ్చినట్లు తెలిపారు. ప్రతి వంద కిలోమీటర్ల పాదయాత్రకు గుర్తుగా ప్రత్యేక హామీలు ఇచ్చానన్నారు. వైసీపీ నాయకుల అవినీతిని భయటపెట్టానని.. ఒక్క ఛాన్స్ పేరుతో జగన్ (అఓ ఏజీఐజీని) చేస్తున్న దోపిడీ భయటపెట్టానని చెప్పారు. పాదయాత్ర మొదలుపెట్టిన మొదటి రోజు నుంచే సైకో జగన్ అడ్డుకోవడానికి స్కెచ్లు వేశారన్నారు. అన్న ఎన్టీఆర్ ఇచ్చిన గొంతు ఆపే మగాడు పుట్టలేదని... ముందే చెప్పా సాగనిస్తే పాదయాత్ర... అడ్డుకుంటే దండయాత్ర అని యువనేత హెచ్చరించారు.

# మద్యం కేసులో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడికి ఊరట

## -కొల్లు రవీంద్రలపై తొందరపాటు చర్యలు తీసుకోవద్దు: హైకోర్ట్ ఆదేశాలు

అమరావతి నవంబర్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: మద్యం కేసులో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడికి ఊరట లభించింది. ఈ కేసులో చంద్రబాబు, మాజీ మంత్రి కొల్లు రవీంద్రలపై తొందరపాటు చర్యలు తీసుకోవద్దని హైకోర్ట్ ఆదేశాలు జారీ చేసింది. సోమవారం ఈ కేసుపై హైకోర్టులో విచారణకు రాగా.. తీర్పును న్యాయస్థానం రిజర్వ్ చేసింది. గతంలో వాదనలు పూర్తికావడంతో లిఖిత పూర్వక వాదనలు సమర్పించాలని కోర్టు ఆదేశించింది. కోర్టు ఆదేశాల మేరకు ఈరోజు చంద్రబాబు, సీఐడీ తరపు న్యాయవాదులు లిఖిత పూర్వక వాదనలు సమర్పించారు. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు అరెస్ట్ చేయవద్దని.. గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను కొనసాగించాలని హైకోర్టు స్పష్టం చేసింది. అనంతరం తీర్పును హైకోర్టు ధర్మాసనం రిజర్వ్ చేసింది. తీర్పు చెప్పే వరకు చంద్రబాబుపై ఎటువంటి తొందర పాటు చర్యలు తీసుకోవద్దని హైకోర్టుల ఆదేశాలు జారీ చేసింది.

# ప్రజాభిమానంతో పైళ్ళ పక్కా విజయం

భువనగిరి నవంబర్ 27(ఎక్స్ ప్రెస్ న్యూస్); ప్రజాభిమానంతో పైళ్ళ శేఖర్ రెడ్డి తిరిగి హ్యాట్రిక్ విజయం సాధించాడం ఖాయమని వడాయి గూడెం సర్పంచ్ గుండు మనీష్ గౌడ్ అన్నారు. గ్రామంలో బీ ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు బారి భారీ ర్యాలీతో ఊరేగింపు నిర్వహిస్తూ ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మనీష్ గౌడ్ మాట్లాడుతూ, నిరంతరం ప్రజలతో సంబంధాలు కలిగిన వారిని ప్రజలు తిరిగి ఎన్నుకుంటారని నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో అద్భుతస్థాయిలో అభివృద్ధి సంక్షేమాన్ని కొనసాగించిన పైల శేఖర్ రెడ్డి కి భారీ మెజార్టీతో ప్రజలు పట్టం కట్టబెడుతున్నారని ఆయన అన్నారు. సీనియర్ బీ ఆర్ఎస్ నాయకులు జర్నలిస్టుల సంఘం నేత గుండు ముత్తయ్య గౌడ్ మాట్లాడుతూ, ఎన్నో ఏండ్లుగా అభివృద్ధికి నోచుకోని తమ గ్రామం పైల శేఖర్ రెడ్డి సహకారంతోనే గత నాలుగేళ్లలో విస్తృతమైన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టమని ఆయనను తిరిగి గెలిపించుకోవడానికి తమ గ్రామం నుండి స్వచ్ఛందంగా ప్రజలు ముందుకొస్తున్నారని తెలిపారు.

# కట్టలు తెగిన కరెన్సీ.. ఓటుకు రూ.3 వేలు!

సంగారెడ్డి నవంబర్ 27 (నేటి నిజం ప్రతినిధి) సంగారెడ్డి ఉమ్మడి జిల్లాలో ఒక్కో నియోజక వర్గంలో సుమారు రూ.50-100 కోట్ల వ్యయం ఇప్పటికే కీలక నేతల ఇళ్లకు చేరిన నగదు!

జిల్లాలో ఓటుకు నోటు పంపిణీ షురూ అయ్యింది. కొన్ని నియోజకవర్గాల్లో ఇప్పటికే రూ.2 వేల నుంచి రూ.3 వేలు ఇస్తున్నారు.

మరికొన్నిచోట్ల మాత్రం పోలింగ్కు రెండు రోజుల ముందు పంపిణీ కోసం పోలీసుల కంటపడకుండా నగదును, మద్యం కీలకమైన నేతల ఇళ్లకు చేర్చారు. ఈ నెల 28, 29 తేదీల్లో పంచేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతి నియోజకవర్గంలో రెండు ప్రధాన పార్టీల అభ్యర్థులు పోటీలు పడి డబ్బులు సిద్ధం చేసుకుంటున్నారు. కొన్ని చోట్ల మూడు పార్టీలు కలిసి దాదాపు రూ.70 కోట్ల నుంచి రూ.100 కోట్ల వరకు పంపిణీ చేయడానికి రంగం సిద్ధమైంది..

ప్రత్యామ్నాయ ఏర్పాట్లు...

నియోజకవర్గాల్లో పెద్ద ఎత్తున నగదు పంపిణీ జరిగే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అభ్యర్థులు తమ దగ్గరున్న నగదును నియోజకవర్గంలోని కీలక నేతల ఇళ్లకు చేర్చారు. ఒకవేళ పోలీసులు పట్టుకున్నా పంపిణీకి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనే తమ వైపు నుంచి ఓటర్లకు డబ్బు చేరేలా ప్రణాళిలు రూపొందించుకున్నారు. అవసరమైతే రెండో విడత పంపిణీకి కూడా కొందరు సిద్ధమవుతున్నారు. ఓటర్లు దేనికి ప్రభావితం అవుతారో చూడాలి.

# ఆరు గ్యారెంటీలు పక్కాగా అమలు- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బోస్లే



ఆదిలాబాద్, నవంబర్ 27:కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు పక్కాగా అమలు చేస్తామని ముథోల్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణరావు పటేల్ అన్నారు. తన పుట్టినరోజు సందర్భంగా ఇవాళ బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని ఆయన దర్శించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను నియోజకవర్గంలో పకడ్బందీగా అమలు చేస్తానని బాండ్ పేపర్ పై సంతకం చేసిన నారాయణ రావు పటేల్ బాండ్ పేపర్ అమ్మవారి వద్ద ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వీరికి ఆలయ అర్చకులు అమ్మవారి హారతులతో పాటు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం మండల కేంద్రంలోని పలు ప్రధాన వీధుల గుండా రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముథోల్ నియోజకవర్గంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, దాని తర్వాత ఇప్పటి వరకు ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముథోల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఈ 6 గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేస్తామని ఆయన తెలిపారు.

# బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్లో చేరిన వార్డు మెంబర్



మహబూబాబాద్, నవంబర్ 27:(నేటినిజం ప్రతినిధి): పాలకుర్తి నియోజకవర్గం పెద్దవంగర మండలంలోని కాన్వాయగూడెం గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండం మోహన్ రెడ్డి,సీనియర్ నాయకులు మిట్ట తిరుమల్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ 8వ వార్డ్ మెంబర్ కాసాని గట్టయ్యతోపాటు మరికొంతమంది బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీకి రోజు రోజుకు ఆదరణ పెరుగుతుండడంతో గ్రామాల్లోని ప్రజలు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ వైపు వస్తున్నారని, 30 తారీఖున కాంగ్రెస్ కు ఓటు వేసి మన పాలకుర్తి నియోజకవర్గంలో యశస్విని రెడ్డి ని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తండాల యాకయ్య ,యూత్ అధ్యక్షులు భూక్యా రమేష్,రాము, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు ఉత్పత్తులపై సుంకం పెంపు పట్ల హర్షం

హైదరాబాద్ నవంబర్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );సిగరెట్లు, బీడీ ఇంకా పొగాకు ఉత్పత్తులపై సుంకం పెంపు, హెల్త్ టాక్స్ దిశగా కేంద్ర ప్రభుత్వం ఆలోచించటం ముదావహమని పొగాకు నియంత్రణ అంతర్జాతీయ అవార్డు గ్రహీత మాచన రఘునందన్ హర్షం వ్యక్తం చేశారు. సిగరెట్లతో పాటు బీడీలు, ఇతర పొగాకు ఉత్పత్తులపై హెల్త్ ట్యాక్స్ పెంచాలని, ఈ రకమైన పన్ను విధించాలని కేంద్ర ఆర్థికశాఖ కసరత్తు చేస్తున్న దరిమిలా.. సోమవారంనాడు మాచన రఘునందన్ మాట్లాడుతూ..హెల్త్ టాక్స్ విధింపు, పెంపు అనే నిర్ణయాలతో పాటుగా పొగాకు, పొగాకు ఉత్పత్తులను పాఠశాలలు, కళాశాలలున్న ప్రాంతంలో అర కిలోమీటరు వరకు విక్రయించకూడదన్న ఆంక్షల్ని విధించి అవి పకడ్బందీగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని అభ్యర్ధినీచారు. ప్రధాని నరేంద్రమోడీ బాలలతో, విద్యార్థులతో కలివిడిగా ఆత్మీయంగా మాట్లాడుతున్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అన్న విషయం దృష్టిలో పెట్టుకుని పాఠశాలలు, కళాశాలలున్న చోట అర కిలోమీటర్ దూరం వరకు పొగాకు, పొగాకు ఉత్పత్తుల విక్రయంపై నిషేధం విధిస్తే భవిష్యత్ భారతం ఎంతో వికసిస్తుందని ఆయన అభిప్రాయ పడ్డారు. ఇది చారిత్రాత్మకమైన నిర్ణయమౌవుతుందని అన్నారు.

# డబ్బు బలానికి ప్రజా బలానికి మధ్య పోటీ

## -సూర్యాపేట నియోజకవర్గం లో ప్రజలదే విజయం

## - కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామిరెడ్డి దామోదర్ రెడ్డి

సూర్యాపేట నవంబర్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్); సూర్యాపేట నియోజకవర్గంలో జగదీశ్ రెడ్డి డబ్బు బలానికి



కాంగ్రెస్ ప్రజా బలానికి మధ్య పోటీ కొనసాగుతుందని ఈ పోటీల్లో సూర్యాపేట ప్రజలది అంతిమ విజయం అని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామిరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి దామోదర్ రెడ్డిసూర్యాపేట పట్టణంలో వివిధ వార్డులలో కార్నర్ మీటింగ్ ల ఎన్నికల ప్రచారం నిర్వహించారు.16 వ వార్డు - 31 వ వార్డు - 32 వ వార్డురామన్ స్కూల్, శ్రీరామ్ నగర్ 27 వ వార్డు - 28 వ వార్డు - 29 వ వార్డు: తాళ్ళ గడ్డ, మంగలి ముత్తయ్య డబ్బా కొట్టు 17 వ వార్డు - 19 వ వార్డు - 34 వ వార్డు - 35 వ వార్డుఅంబేద్కర్ విగ్రహం చౌరస్తా, ఖమ్మం క్రాస్ రోడ్ 20 వ వార్డు 36 వ వార్డు,జమ్మి గడ్డ4 వ వార్డు - 18 వ వార్డ్ సుందరయ్య నగర్,5 వ వార్డు,దురాజ్ పల్లి6 వ వార్డు:దాసాయి గూడెం,జాటోత్ తండఇమాంపేట,3 వ వార్డు -బీబీ గూడెం - కొండల్ రాయన్ గూడెమ్ 13 వ వార్డు,గాంధీ నగర్ - బాషా నాయక్ తండ మరియు 27,28, 29 వార్డులలో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అభివృద్ధి పేరిట అక్రమాస్తుల సంపాదించిన జగదీశ్ రెడ్డి ఓటమి భయముతో ఎన్ని కోట్లయినా కుమ్మరించి తిరిగి గెలవాలని ప్రయత్నిస్తున్నారని సూర్యాపేట ప్రజల బలం ముందు ఆయన డబ్బు బలం గెలవదని ఆయన జోస్యం చెప్పారు. తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ సూర్యాపేట జిల్లాను జగదీశ్వర్ రెడ్డి లు సర్వనాశనం చేశారని ప్రజలు మార్పు కోరుకుంటున్నారని కచ్చితంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడబోతుందని ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 కు 12 సీట్లు కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని సూర్యాపేట నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీ కాంగ్రెస్ సాధించబోతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఆయన వెంట పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# సకల జనుల సంక్షేమం -సబ్బండ జాతుల సాధికారికత సాధించిన కేసీఆర్

## -స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్



మక్తల్, నవంబర్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సకల జనులకు సబ్బండ జాతులకు దశాబ్ది కాలం నుండి సంక్షేమ ఫలాలు అందించి వారిని అభివృద్ధి వైపు నడిపించిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానికి దక్కుతుందని రాష్ట్ర స్పోర్ట్స్ పార్టీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ అన్నారు. మక్తల్ నియోజకవర్గం ఊట్కూర్ మండలంలోని పెద్ద జట్రం, పులిమామిడి,పాత పల్లి,బిజ్వార్, ఔషులోనిపల్లి, చిన్న పోర్ల, తిమ్మారెడ్డి పల్లి తండా, నిడుగుర్తి తండా,..వివిధ గ్రామాల రైతులతో సమావేశం అయినరాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ మక్తల్ నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ ఈ సమావేశలలో డాక్టర్ ఆంజనేయ గౌడ్ మాట్లాడుతూ,భీమాలాంటి పెండింగ్ ప్రాజెక్ట్ ల పనులను పూర్తి చేయడంతో పాటు, నూతన ఎత్తి పోతల పథకాలు, రిజర్వాయర్లు నిర్మించి, పాలమూరు రంగారెడ్డి పనులు కూడ 95%పూర్తి చేసి,మిషన్ కాకతీయ ద్వారా చెరువులను బాగుచేసి ఉమ్మడి జిల్లాలో 15లక్షల ఎకరాలకు సాగునీరు అందించారు. ఒక్క మక్తల్ నియోజకవర్గ పరిధిలోనే 2లక్షల ఎకరాలకు పైగా పంట పొలాలకు సాగునీరు అందించిన ఘనత కెసిఆర్ గారిదని ఆయన తెలిపారు. 73లక్షల మంది రైతులకు పెట్టుబడి సాయం కోసం 85వేల కోట్లు అందించిన ఘనత కెసిఆర్ గారిదని ఈ పథకాన్ని దేశంలోని అన్ని రాష్ట్రాలు అనుసరించే విధంగా ఆలోచనలు చేస్తున్నాయని అన్నారు.

ముదిరాజు కులస్తులు బాగుండాలని 500కోట్లతో చేపపిల్లలను అందించి..35వేల కోట్ల సంపద సృష్టించిన ఘనత కెసిఆర్ గారిదని దేశంలో ఏ రాష్ట్రం కూడా ఇటువంటి విధానాలు అనుసరించే ప్రభుత్వాలు లేకపోవడం గమనించదగ్గ విషయం అన్నారు.11వేలు కోట్లు ఖర్చు పెట్టి గొల్ల, కురుమలను గొర్రెలు అందించి 45వేల కోట్ల సంపద సృష్టించిన ఘనత కెసిఆర్ గారిదని ఆయన ప్రశంసించారు.దేశంలోనే ఆసరా ద్వారా అత్యధిక పెన్షన్ ఇచ్చి వృద్ధులకు, దివ్యాంగులకు అండగా నిలిచిన ఘనత కెసిఆర్ ప్రభుత్వానికి దక్కుతుందని ఆయన అన్నారు.జరిగిన అభివృద్ధి నీ, నూతన మ్యాని ఫెస్టో నీ.. ఉధృతంగా ముందుకి తీసుకెళ్లాలని ఆయన సూచించారు.సకలజనులకు సంక్షేమం అందించి అండగా నిలిచిన ఘనత కెసిఆర్ గారిదని అన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ ఆంజనేయ గౌడ్ ఎన్నికల ప్రచార సరళిపై,గ్రామ సమస్యలపై సమీక్షించారుకెసిఆర్ గారు చేసిన సంక్షేమాన్ని గడప గడపకి వివరించాలని, బిఆర్ఎస్ పార్టీ, చిట్టెం రామ్మోహన్ రెడ్డి గెలుపే లక్ష్యం గా పనిచేయాలని డాక్టర్ ఆంజనేయ గౌడ్ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు ఆయా గ్రామాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# తనయుని గెలుపు కోసం శ్రమిస్తున్న రాజకీయ భీష్ముడు



హుస్నాబాద్, నవంబర్ 27 ( నేటి నిజం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి : ఆయనో రాజకీయ భీష్మాచార్యుడు. సర్పంచ్, ఎంపిటిసి నుండి ఎమ్మెల్యేగా, మంత్రిగా, రాజ్యసభ సభ్యునిగా వివిధ హోదాల్లో పనిచేసి.. పదవులకు వన్నె తెచ్చారు. వివిధ రంగాల్లో సేవలం దించారు. విద్యావేత్తగా, అన్నదాతగా, రైతుగా, ఆర్మీ అధికారిగా వివిధ రంగాల్లో పనిచేసారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ వెన్నంటి నడిచారు. గులాబీ పార్టీకి విధేయుడిగా ఉన్నారు. ఆయనే.. కెప్టెన్..! కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు! అయన పేరు తెలియని వారు ఉండరు.. హనుమకొండలో అయన ఇల్లే నాటి ఉద్యమ కేంద్రం! నేటికీ కేసీఆర్ ఆయనకు ఎంతో ప్రాధాన్యమిస్తారు. ఆయనను ముద్దుగా కెప్టెన్ సాబ్ అని ఈ ప్రాంత ప్రజలు ముద్దుగా, ప్రేమగా, ఆప్యాయంగా పిలుచుకుంటారు. ఆయనంటేే.. ఈ ప్రాంతానికే పెద్దాయన.. అన్న పేరుంది. అయన కఠోర క్రమశిక్షణకు మారుపేరు.

తనయుని గెలుపు కోసం..

కెప్టెన్ తనయుడు వొడితల సతీష్ కుమార్ రెండు సార్లు హుస్నాబాద్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. మూడోసారి ఎమ్మెల్యేగా హుస్నాబాద్ లో పోటీ చేస్తున్నారు. తనయుడి గెలుపుకోసం 85 ఏళ్ల వయసులో కెప్టెన్ పల్లె బాట పట్టారు. పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. తనయుని గెలుపు కోసం అయన చేస్తున్న ప్రచారం భావోద్వేగాన్ని కలిగిస్తోంది. రెండుసార్లు తనయుని గెలుపుని ఆస్వాదించిన కెప్టెన్ మరోసారి.. తనయుని గెలుపు చూడాలని కోరుకుంటున్నారు. తనయుని గెలుపుకోసం అయన పలు గ్రామాల్లో ప్రచారం చేయగా.. మంచి స్పందన లభించింది. నిజానికి కెప్టెన్ కు ఈ ప్రాంతంతో చిన్న నాటి నుండి అనుబంధం ఉంది. ఉద్దండులైన రాజకీయ నేతలతో అయన తలపడ్డారు. కలిసి పనిచేసారు. ఎన్నో రాజకీయ అనుభవాలు చవి చూసారు. మొక్కవోని దీక్షతో పోరాటం చేసి.. అకుంఠిత కార్యదీక్షతతో.. పనిచేసారు. అలుపెరగని యోధునిగా.. ఇంకా పనిచేస్తున్నారు. ప్రజాసేవ కోసం నిరంతరం పరితపిస్తున్నారు.

ఆకట్టుకుంటున్న ప్రచారం

గ్రామాల్లో కెప్టెన్ ప్రచారం పూర్తి విభిన్నంగా సాగుతోంది. ఆయనకు గ్రామస్తులు ఆత్మీయ స్వాగతం పలుకుతున్నారు. ఆయనతో తమ అనుబంధాన్ని, ఉద్యమ జ్ఞాపకాలను నెమరువేసుకుంటున్నారు. కెప్టెన్ ప్రచారం ఆత్మీయ సమ్మేళనాలు తలపిస్తోంది. అయన తన ప్రసంగంలో తెలంగాణ రాక ముందు పరిస్థితికి ప్రస్తుత పరిస్థితికి కళ్ళకు కట్టినట్లు చెప్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తున్నారు. ఆయనను చూసి ప్రజలు భావోద్వేగానికి గురవుతున్నారు. 85 ఏళ్ల వయసులో రాజకీయ భీష్మాచార్యునిగా ఉన్న కెప్టెన్.. .తన తనయుడి ప్రచారం కోసం రావడం.. చూసిన వాళ్ళను కదిలించి వేస్తోంది. మేము సతీష్ బాబుకు అండగా ఉంటాం.. మరోసారి గెలిపించుకుంటాం.. అంటూ.. భరోసా ఇస్తున్నారు.. వారి భరోసా. కెప్టెన్ కు ఆనందాన్ని కలిగిస్తోంది. ఏది ఏమైనా తనయుడి గెలుపు కోసం కెప్టెన్ శ్రమిస్తున్న తీరు ఆకట్టుకోవడమే కాకుండా.. చూపరులను కదిలించివేస్తోంది. కెప్టెన్ ప్రచారాన్ని చూసిన యువకులు, విద్యావంతులు జయహో కెప్టెన్.. అయన అలుపెరగని సైనికుడు అంటూ ప్రశంసిస్తున్నారు.

# అభివృద్ధి చేశా ఓటేసి ఆశీర్వదించండి

**-అంబర్ పేట బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేష్**

అంబర్ పేట నవంబర్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );×అంబర్ పేట నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశా.. మీ సమస్యలను తీర్చా..మీ ఓటును కారు గుర్తుపై వేసి తనను అత్యధిక జారిటితో గెలిపించాలని బిఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేష్, పిలుపునిచ్చారు. ఆదివారం నాడుబాగ్ అంబర్ పేట డివిజన్ డిడి కాలనీ ఏ, బి, సి లైన్స్ ప్రాంతాల్లో కార్పొరేటర్ శ్రీమతి పద్మా వెంకటరెడ్డి, డివిజన్ అధ్యక్షులు చంద్ర మోహన్ మరియు పార్టీ శ్రేణులతో కలిసి నిర్వహించిన ఎన్నికల ప్రచార పాదయాత్రలో పెద్ద సంఖ్యలో స్థానికులు ఉత్సాహంగా పాల్గొన్నారు.తనకన్నా ముందు మూడు సార్లు గెలిచిన కిషన్ రెడ్డి గాని అంత ముందుకు గెలిచిన నాయకులు గానీ ఈ నియోజకవర్గ అభివృద్ధి గురించి ఏమాత్రం పట్టించుకోలేదని, పదవులు అనుభవించి నియోజకవర్గ అభివృద్ధి గాలికి వదిలేసారని ఆయన విమర్శించారు. సీఎం కేసీఆర్ మంత్రి కేటీఆర్ సహకారంతో వందల కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులు చేసి అభివృద్ధికి అంబర్పేట ను అడ్రస్ గా మార్చాలని ఆయన అన్నారు. టిఆర్ఎస్ చేపట్టిన అభివృద్ధి పథకాలు యథావిధిగా కొనసాగాలంటే అంబర్పేట నుంచి తిరిగి తనను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# బీజేపీలో జోరుగా కొనసాగుతున్న చేరికలు



రాజన్న సిరిసిల్ల, నవంబర్ 27:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ రూరల్ మండలం నాగయ్యపల్లి, పోచెట్టిపల్లి గ్రామాల నుండి బీరప్ప యూత్ సభ్యులు, గ్రామస్థులు, యువకులు దాదాపు 40 మంది సోమవారం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు సమక్షంలో బీజేపీలో చేరారు. పార్టీలో చేరిన వారికి వికాస్ రావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గత కొన్ని రోజులుగా వేములవాడ రూరల్ మండలంలోని అన్ని గ్రామాల నుండి మండల అధ్యక్షులు జక్కుల తిరుపతి ఆధ్వర్యంలో భారీగా చేరడం జరుగుతుందని, అలాగే చందుర్తి మండలం నరసింగాపురం గ్రామం నుండి కూడా చేరడం జరిగింది. ఇదే స్ఫూర్తితో ఈ నెల 30 తేదీన జరిగే ఎన్నికలలో అన్ని గ్రామాలలో బీజేపీ అత్యధిక ఓట్లు సాదించి, వేములవాడ అసెంబ్లీలో బీజేపీ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు, నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, కౌన్సిలర్ వేములవాడ బిజెపి పట్టణ అధ్యక్షుడు రేగుల సంతోష్ బాబు,,

# మీ బిడ్డగా సాదుకుంటారో.. సంపుకుంటారో మీ ఇష్టం...

**-మీకు సేవ చేయడమే నా లక్ష్యం..**
**మానకొండూరు మొదటి ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చారు..**
**చివరి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వండి...**
-మానకొండూరు బిజెపి అభ్యర్థి ఆరేపల్లి మోహన్ ....

కరీంనగర్, నవంబర్ 27:(నేటి నిజం ప్రతినిధి) జరగబోయే ఎన్నికల్లో నేను మానకొండూరు నియోజకవర్గ ప్రజలను నమ్ముకున్నానని, బిఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు ఊరుకో నాయకుడిని నమ్ముకున్నాయని మానకొండూరు బిజెపి అసెంబ్లీ అభ్యర్థి మాజీ శాసనసభ్యులు ఆరేపల్లి మోహన్ అన్నారు. ఇల్లంతకుంట, తిమ్మాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో ఆరెపల్లి మోహన్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ , కాంగ్రెస్ పార్టీలు నమ్ముకున్న ఊరుకో లీడర్ ఏం చేస్తున్నాడనేది ప్రజలకు అర్థమైందన్నారు. ఊరుకో లీడర్ తన వ్యక్తిగత స్వార్థం, స్వలాభం కోసం ఆరాటపడుతున్నాడు, రాజకీయపబ్బం గడుపుకుంటున్నారని , ప్రజల కష్టాలు సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. అలాంటి నాయకులను ప్రజలు విశ్వసించవద్దని, నేరుగా మీ బిడ్డగా మీకు అందుబాటులో ఉండే నన్ను జరగబోయే ఎన్నికల్లో ఆదరించాలని కోరారు. రాజకీయ భవిష్యత్తు ఇచ్చింది మీరే , మీ బిడ్డగా నన్ను సాదుకుంటారో చంపకుంటారో మీ ఇష్టమని భావోద్వేగంతో వ్యాఖ్యానించారు. మానకొండూరు నియోజకవర్గానికి మొదటి ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చారని, నియోజవర్గ సమగ్ర అభివృద్ధి కోసం లక్ష్యం, ఆశయంతో ఉన్న నాకు జరగబోయే ఎన్నికల్లో ఆదరించి గెలిపించాలని కోరారు. నియోజకవర్గానికి జరుగుతున్న చివరి ఎన్నికల్లో చివరి ఎమ్మెల్యేగా పనిచేసే అవకాశం కల్పించాలని కోరారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలవి మోసపూరిత హామీల నీ ప్రజలు వాటిని



విశ్వసించవద్దన్నారు. బిజెపి మోడీ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమ అభివృద్ధి కోసం ఆలోచన చేస్తుందని, ఆచరణ సాధ్యమయ్యే హామీలనే మేనిఫెస్టోలో పెట్టిందన్నారు. బీసీ ముఖ్యమంత్రి, ఎస్సీ వర్గీకరణ చేపడతామన్న బిజెపికి బీసీ, ఎస్సీ సమాజం అండగా నిలవాలని కోరారు. ఇట్టి ప్రచార కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, మాజీ జెడ్పిటిసి ఎడ్ల జోగిరెడ్డి, తిమ్మాపూర్ ,ఇల్లంతకుంట మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వర చారి, సంతోష్, చింతం శ్రీనివాస్ ,బుర్ర నరేష్, సిరిసిల్ల నరసయ్య, అల్లాడి రాఘవేందర్ రావు (చంటి) తదితరులు పాల్గొన్నారు

# ఆర్.ఎఫ్.సి.ఎల్ బాధితులకు న్యాయం చేస్తా

**-రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి రాజ్ ఠాకూర్**

రామగుండం నవంబర్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); రామగుండంలో ఆర్.ఎఫ్.సి.ఎల్ తెరిపించింది కాంగ్రెస్ పార్టీ.. అయితే ఉద్యోగాలు అమ్ముకున్నది స్థానిక స్థానిక ఎమ్మెల్యే అని,కొలువుల కోసం డబ్బులు పెట్టి మోసపోయిన బాధితులకు పూర్తి స్థాయిలో డబ్బులు ఇప్పిస్తానని రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి ఎం. ఎస్.రాజ్ ఠాకూర్అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం లక్ష్మీపురం గేట్ లో జరిగిన కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... ఎఫ్.సి.ఐ మూత పడితే, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆర్.ఎఫ్.సి.ఎల్ ను తెరిపించిందాని అన్నారు. మన స్థానిక యువతకు ఉద్యోగాలు వస్తాయాని అనుకుంటే స్థానిక ఎమ్మెల్యే కొంత మండి దళారులను పెట్టుకొని స్థానిక ఎమ్మెల్యే ఉద్యోగాలు అమ్ముకున్నడాని, అప్పులు చేసి, పుస్తెలు అమ్ముకొని, భూములు అమ్ముకొని డబ్బులు పెడుతె ఉద్యోగాలు రాక, వడ్డీలు కట్టలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నరని ఆరోపించారు.. ఆర్.ఎఫ్.సి.ఎల్ లో నష్టపోయిన ఆస్తులను జప్తి చేసి అయిన బాధితులకు పూర్తి స్థాయి డబ్బులు ఇప్పిస్తానని అన్నారు.ఎల్కలపల్లి నుండి సబ్బితం వరకు 100 ఫిట్ల రోడ్డు వెపిస్తానని, ఈ గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మైనారిటీలకు 12శాతం రిజర్వేషన్ ఇస్తామని అన్నారు. యువ వికాసం ద్వారా విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు. ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని, పెళ్లి చేసుకునే మహిళకు తులం బంగారం ఇస్తామని, మహాలక్ష్మి పథకం ద్వారా పేద మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, రూ.500 లకే గ్యాస్ సిలిండర్, రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేయవచ్చని అన్నారు.

# ఎన్నికల కౌంటింగ్ కు సిబ్బంది సంసిద్ధం కావాలి

**– కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి**



రాజన్న సిరిసిల్ల, నవంబర్ 27:(నేటినిజం ప్రతినిధి): డిసెంబర్ 3న నిర్వహించే అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ ను కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పగడ్బందీగా నిర్వహించేందుకు సంసిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పేర్కొన్నారు.

సోమవారం కలెక్టరెట్ కాన్ఫరెన్స్ హాల్ లో రెండు నియోజకవర్గాలలో కౌంటింగ్ విధులు నిర్వహించే కౌంటింగ్ సహాయ, కౌంటింగ్ సూపర్వైజర్లు, మైక్రో అబ్జర్వర్లకు శిక్షణా తరగతులు నిర్వహించి కౌంటింగ్ నిర్వహణ పై ఎన్నికల సంఘం నిబంధనలను వివరించారు. కౌంటింగ్ సిబ్బంది సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి డిసెంబర్ 3న తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలోఎన్నికల కౌంటింగ్ నిర్వహిస్తారని తెలిపారు. ఎన్నికల నియమావళి పై రూపొందించిన మాన్యువల్ పై పూర్తి అవగాహనను ఏర్పరచుకొని పగడ్బందీగా పోస్టల్ బ్యాలెట్ , ఈవిఎం లలోని ఓట్ల లెక్కింపు జరపాలన్నారు. అంతకుముందు ఎన్నికల మాస్టర్ ట్రైనర్ లు కౌంటింగ్ విధానం , ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కౌంటింగ్ సిబ్బందికి వివరించారు. ఈ శిక్షణ తరగతులలో జిజూజూ సీఈఓ గౌతమ్ రెడ్డి ,ఎన్నికల శిక్షణా పర్యవేక్షణ నోడల్ అధికారి పిబి శ్రీనివాస చారి, ఎన్నికల విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

# జగదీశ్ రెడ్డి నేతృత్వం లోనే సూర్యాపేట అన్ని రంగాల్లో అభివృద్ధి

**-తెలంగాణ విద్యార్థి యువజన ఉద్యమకారుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో మాస్ క్యాంపెన్**

సూర్యాపేట నవంబర్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);తెలంగాణ విద్యార్థి యువజన ఉద్యమకారుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణం లో సూర్యాపేట శాసనసభ్యులు జగదీశ్ రెడ్డి అన్న కి మద్దత్తు గా మాస్ క్యాంపెన్ నిర్వహించి, చిరు వ్యాపారులను, పట్టణ ప్రజలను కలిసి ఈ నెల 30వ తేదీన జరిగే ఎన్నికలలో ఓటు వేసి గెలిపించవలసిందిగా విజ్ఞప్తి చేసారు.

భూ కబ్జాలు, దోపిడీ దౌర్జన్యాలు, హత్య రాజకీయాలు, సిండికేట్ దోపిడీ వ్యాపారాలు లేని ప్రశాంతమైన సూర్యాపేట జగదీష్ రెడ్డి తో మాత్రమే సాధ్యం అయిన్ది అని,సూర్యాపేట నియోజకవర్గన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన తెలంగాణ ఉద్యమ యోధులు జగదీష్ అన్న కి ఓటు వేసి అభివృద్ధి ని కొనసాగించేలా చైతన్య వంతమైన సూర్యాపేట ప్రజలు నిర్ణయం తీసుకుని జగదీష్ రెడ్డి గారికి ఓటు వేయాలని కోరటం జరిగింది. ఈ కార్యక్రమం లో నాయకులు అనంతుల మధు, బొల్క వెంకట్ యాదవ్, పంతం యాకయ్య, గుండాల సందీప్ యాదవ్, భాషిపంగు సునీల్, తాగుళ్ల జనార్దన్ యాదవ్, బంటు సందీప్, కొలిక పంగు వాసు, మహేందర్, శిగా నాగరాజు, నతీష్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE-CUM-IX ADDL METROPOLITAN MAGISTRATE, RANGA REDDY DIST, AT KUKATPALLY, HYDERABAD**
**O.S.NO.1513 OF 2022**
BETWEEN:
State Bank of India ..Plaintiff
AND
Narava Mohana Satyanarayana ..Defendant
**NOTICE**
To
Narava Mohana Satya narayana, S/o. N. Dinakara Rao, Aged 30 years, Occ: Employee in Amazon Deve lopment Centre India Pvt Ltd., R/o. Flat No.1704, Tower-18, Prajay Megapo lis, Kukatpally,
Hyderabad- 500 085.
Cell: 7675812339
Respedted Sir,
Please take Notice that the above named Plaintiff has filed the Suit vide O.S.No.1513 of 2022 for the recovery of amount of Rs.2,16,765/- with subse quent interest @ 15% p.a. and costs against you be fore the above said Court. As you are avoiding the service of summons. the Hon'ble Court has orde red Publications, hence you are here by ordered to app ear before the above said Hon'ble Court on **29-11-2023** at 10.30.a.m. either in person or through Advo cate. As Otherwise the matter will be heard and decided in your abse nce in accordance with law.
(BY ORDER OF THE COURT)
**SMT. M. SEETHA DEVI & APARNA**
(Advocates)
cell:9347181264
H.No.13-23-75, SBI Colony, Netaji Nagar Gaddiannaram Hyderabad-60.
Counsels for the Plaintiff

# చైనాలో ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో అప్రమత్తమైన భారత ప్రభుత్వం

న్యూ డిల్లీ నవంబర్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );చైనాలో ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో భారత ప్రభుత్వం అప్రమత్తమైంది. అక్కడ నెలకొన్న తాజా పరిస్థితుల్ని ఎప్పటి కప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ తెలిపారు. ఈ మేరకు దేశంలోని అన్ని రాష్ట్రాలను అప్రమత్తం చేశారు చైనాలో కేసుల పెరుగుదల వల్ల భారత్‌కు వచ్చే ప్రమాదమేమీ లేదని స్పష్టం చేశారు. అయితే, ఎలాంటి పరిస్థితుల్ని ఎదుర్కొనేందుకైనా సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రజారోగ్యం, ఆసుపత్రి సంసిద్ధత చర్యలను వెంటనే సమీక్షించాలని ఆదేశించారు.చైనా పరిస్థితులు ఇక్కడ సంభవిస్తే తీసుకోవాల్సిన చర్యలు, ఇతర ఏర్పాట్లపై సమీక్ష చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు సూచించారు. ఆసుపత్రుల్లో పడకలు, మందులు, ఆక్సిజన్ సదుపాయాలు, టెస్టింగ్ కిట్లు వంటివి తగినన్ని అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. తీవ్రమైన శ్వాసకోశ సమస్యలు, ఇన్ ఫ్లుయెంజా వైరస్‌లతో బాధపడేవారి నమూనాలను ల్యాబ్స్‌కు పంపించాలని సూచించారు. మూడేళ్ల క్రితం ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా మహమ్మారికి పుట్టినిల్లయిన చైనా లో మరో కొత్త వైరస్ వ్యాప్తి ఇప్పుడు ఆందోళన కలిగిస్తోంది. చైనాలో మైకోప్లాస్మా న్యుమోనియా ఇన్‌ఫ్లుయెంజా కేసులు ఒక్కసారిగా పెరిగిన విషయం తెలిసిందే. అక్కడి బడుల్లో ఈ వైరస్ వ్యాప్తి అధికంగా ఉంది. బీజింగ్, లియోనింగ్ నగరాల్లోని దవాఖానలు బాధిత చిన్నారులతో కిక్కిరిసిపోతున్నాయి. అక్కడ తాజా పరిస్థితులు మునుపటి కరోనా సంక్షోభాన్ని గుర్తుకుతెస్తున్నాయి.

# ఇల్లందులో జరిగిన పొంగులేటి సభకు భారీగా తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు



ఖమ్మం, నవంబర్ 27:(నేటినిజం ప్రతినిధి): ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోరం కనకయ్య విజయాన్ని కాంక్షిస్తూ మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్న సభకు కామేపల్లి మండలం నుండి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 1500 మోటార్ సైకిళ్ల తో భారీ ర్యాలీగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఇల్లందుకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ... కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ నేడు దొరల పాలు అయిందని, తెలంగాణ రాక ముందు ఎన్నో వాగ్దానాలు మాయ మాటలు చెప్పి మోసం చేసిన కెసిఆర్ గద్దె దించాలని, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ కు గెలుపును ఇవ్వాల్సిందిగా, కోరం కనకయ్యను గెలిపించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు . కెసిఆర్ పాలనలో ఇంటికి ఒక ఉద్యోగం, దళితులకు మూడెకరాల భూమి, నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, పోడు భూములకు హక్కు పట్టాలు ఎటు పోయినవని, మళ్లీ ఇందిరమ్మ రాజ్యం రావాలంటే, ఆరు గ్యారెంటీ ల పథకం అమలు కావాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్, ఎంపీటీసీ జగన్నాథ రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, దమ్మాలపాటి సత్యం పిట్ట శ్రీను, మాజీ ఎంపీపీ లక్ష్మణ్ నాయక్, భానోత్ నరసింహ నాయక్, గుజ్జర్లపూడి రాంబాబు, బండి నరసింహారావు, రాయల లక్ష్మయ్య, అప్పన పిచ్చయ్య, మేకపోతుల మహేష్, దొడ్డ వేణు, ఇట్ట శ్రీను, గోవింద్రాల ఎంపిటిసి లక్ష్మీనారాయణ, సరిరాం నాయక్, ఎంపీటీసీ గబ్రు నాయక్, ఎంపీటీసీలు సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ సానుభూతి పరులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# గొంగలి పురుగులా ఉన్న ఖమ్మం నగరాన్ని సీతాకోకచిలుకలా తీర్చిదిద్దాం : మంత్రి పువ్వాడ

ఖమ్మం, నవంబర్ 27:(నేటి నిజం ప్రతినిధి): ఖమ్మం ప్రజలు ఆపదలో ఉన్న వేళ తానే అండగా ఉన్నానని బీఆర్ఎస్ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టం చేశారు. చివరికి ఖమ్మంలో వర్షాలు వచ్చినా, మున్నేటి వరదలు వచ్చినా తానే ఎదురెళ్లి నగర ప్రజలను ఒడ్డుకుచేర్చానని గుర్తుచేశారు. ఖమ్మం నగరంలో సోమవారం పర్యటించిన ఆయన.. 43, 46, 48 డివిజన్లలో రోడ్‌షోలలోమాట్లాడారు. మరి ఎన్నో గొప్ప పనులు చేశానంటూ చెప్పుకుంటున్న కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల.. ఖమ్మం ప్రజలు కష్టాల్లో ఉన్న వేళ ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు.కరోనా వేళ సాయమందించారో, వరదల వేళ వచ్చి బురదలో దిగి భుజం అందించారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ఎన్నికలు ఖమ్మం భవిష్యత్‌కి సంబంధించిన ఎన్నికలని అన్నారు. వాటి ఫలితాలు మన తలరాతను నిర్దేశిస్తాయని అన్నారు. అందుకని ప్రజలందరూ ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత అంతటి స్థాయిలో ఖమ్మాన్ని తీర్చిదిద్దానని అన్నారు. ఖమ్మం అభివృద్ధి గురించి మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు కూడా చాలా సందర్భాల్లో గొప్పగా చెప్పారని గుర్తుచేశారు.ఖమ్మం మూడో పట్టణాన్ని మున్నేరు వరదలు చుట్టిముట్టిన వేళ అర్ధరాత్రిన వెళ్లి ప్రజలను కాపాడుకున్నానని అన్నారు. అంతటితోనే ఆగిపోకుండా విషయాన్ని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి రిటైనింగ్ వాల్ మంజూరు చేయించానని గుర్తుచేశారు. గతంలో గొంగళిపురుగులా ఉన్న ఖమ్మం నగరాన్ని తాను నేడు సీతాకోకచిలుకలా తీర్చిదిద్దానని గుర్తుచేశారు. ఎక్కడా దిక్కులేక ఇప్పుడు ఖమ్మమొచ్చిన కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల.. ఈ అభివృద్ధి అతనే చేసినట్లుగా చెప్పుకుంటుండడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. నియోజకవర్గ మరింత అభివృద్ధి కోసం మరోసారి తనను దీవించి గెలిపించాలని కోరారు.

# పద్మారావుకు స్వచ్ఛందంగా మద్దతు పలుకుతున్న సకలజనులు

సికింద్రాబాద్ నవంబర్ 27(ఎక్స్ ప్రెస్ న్యూ స్);సికింద్రాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ గెలుపు ఖాయం అని నిరంతరం ప్రజల మధ్య ఉండి అభివృద్ధి సంక్షేమానికి పాటుపడిన తనను ప్రజలు తిరిగి గెలిపిస్తారని సికింద్రాబాద్ బి ఆర్ ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం నాడు అయిన వివిధ వర్గాలతో సుదీర్ఘంగా సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సకల జనుల సంక్షేమానికి కృషి చేసిన కేసీఆర్ ప్రభుత్వానికి ప్రజలు తిరిగి పట్టం కట్టబోతున్నారని ఎన్నికల ముగిసిన తర్వాత డిసెంబర్ 3న ప్రతిపక్షాలు కనిపించకుండా పోతాయని ఆయన అన్నారు. పద్మారావు కు వివిధ సంఘాల మద్దతు లభిస్తుంది. మజ్లిస్ పార్టీ నేతలు పద్మారావు గౌడ్ కు మద్దతు తెలిపారు.ప్రైవేటు స్కూల్ నిర్వాహకుల బేషరతు మద్దతు ప్రకటించారు. విశ్వకర్మ ఐక్యతా సంఘం , చిలకలగుడా చారిత్రాత్మక కట్ట మైసమ్మ దేవాలయం హక్కుదారుల సంఘం మద్దతు ప్రతతిం చారు. సికింద్రాబాద్ లోని వివిధ చర్చీలను సికింద్రాబాద్ బీ ఆర్ ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ ఆదివారం సందర్శించి ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. మెట్టుగూడ లోని సెయింట్ మార్క్స్ చర్చ్ లో జరిగిన కార్యక్రమంలో పద్మారావు గౌడ్ ను పాస్టర్ లు ఆశీర్వదించారు. అనంతరం చర్చ్ వెలుపల ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సికింద్రాబాద్ లో అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేసినట్లు తెలిపారు.

# ఆన్‌లైన్ వేదికగా మత్తు దందా : హైటెక్ డ్రగ్ రాకెట్ గుట్టురట్టు

న్యూఢిల్లీ, నవంబర్ 27 హైటెక్ రేంజ్‌లో కాలేజీ విద్యార్థులకు డ్రగ్స్ చేరవేస్తున్న గ్యాంగ్ గుట్టును నోయిడా పోలీసులు రట్టు చేసి తొమ్మిది మందిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి రూ. 25 లక్షల విలువైన దేశీ, విదేశీ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. గ్యాంగ్ లీడర్ అక్షయ్ కుమార్ నోయిడాలోని కాలేజీలు, యూనివర్సిటీ విద్యార్థులకు డ్రగ్స్ చేరవేసేవాడు.

తైవాన్‌లో పనిచేస్తున్న భార్య ద్వారా అతడు డ్రగ్స్‌ను సేకరించేవాడని పోలీసులు తెలిపారు. ఈ ముఠాలో మరో సభ్యుడు రాజస్థాన్‌కు చెందిన నరేంద్ర కాలేజ్ క్యాంపస్‌ల్లో, పేయింగ్ గెస్ట్‌లుగా ఉండే విద్యార్థులను టార్గెట్‌గా చేసుకుని డ్రగ్స్ విక్రయిస్తాడు. స్నాప్‌చాట్, టెలిగ్రాం, వాట్సాప్ ద్వారా చిన్న పార్సిల్స్‌లో డ్రగ్స్‌ను ఈ ముఠా చేరవేస్తుందని పోలీసులు తెలిపారు. ఈ చిన్న పార్సిల్‌ను రూ. 8000 వరకూ ఈ ముఠా చార్జ్ చేస్తుందని చెప్పారు. ఈ కేసులో నోయిడాలోని అమిటీ యూనివర్సిటీకి చెందిన నలుగురు విద్యార్థులను కూడా అరెస్ట్ చేశారు. నార్కోటిక్స్‌పై ఉక్కుపాదం మోపిన పోలీసులు పలు విద్యా సంస్థలు, యూనివర్సిటీలపై చేపట్టిన దాడుల్లో పలువురు డ్రగ్ సరఫరాదారులను అరెస్ట్ చేశారు.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.